తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 186 | బుధవారం 27–11–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in

# అదానీకి మేము రెడ్ సిగ్నల్ చూపిస్తే..

# రేవంత్ రెడ్ కార్పేట్ వేస్తుండు

- సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- జాతీయ ప్రాజెక్టులను తాము అదానీకి ఇవ్వడం ఏమిటని ప్రశ్న.
- సీఎం అవగాహనారాహిత్యంతో మాట్లాడితే ఎలా అని ప్రశ్న
- అదానీకి కేంద్రం ఇచ్చిన ప్రాజెక్టులను తమకు ఆపాదిస్తున్నారని ఆగ్రహం
- ఆదాని కొన్ని ప్రతిపాదనలు తమ వద్దకు తీసుకొచ్చింది నిజమే కానీ కెసిఆర్ వాటిని తిరస్కరించారు.



**తెలంగాణ ముచ్చట్లు హైదరాబాద్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. అదానీకి తాము కొన్ని ప్రాజెక్టులు కట్టబె ట్టినట్లు ముఖ్యమంత్రి అవాస్తవాలు చెప్పారన్నారు. సీఎం అవగాహనారాహిత్యంతో మాట్లాడితే ఎలా? అని ప్రశ్నించారు. అదానీ కొన్ని ప్రతిపాదనలను తమ ముందుకు తీసుకువస్తే నాటి సీఎం కేసీఆర్ తిరస్కరించారన్నారు. అదానీకి తాము రెడ్ సిగ్నల్ చూపిస్తే... రేవంత్ రెడ్డి మాత్రం రెడ్ కార్పెట్ వేస్తు న్నారని ఆరోపించారు.
హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి నిన్నటి ప్రెస్ మీట్ అంతా నిరాశ, నిస్పృహతో కనిపించింద ని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీతో తిట్లు పడిన తర్వాత వెనక్కి తగ్గాల్సి వస్తుందన్న బాధతో తనను కూడా ఇష్టమొచ్చినట్లు తిట్టాడన్నారు. రేవంత్ రెడ్డికి ఆయన అనుకున్న ముఖ్యమంత్రి పదవి వచ్చిందని, ఇక కావాల్సినంత దోపీడి జరుగుతోం దన్నారు. అయినప్పటికీ తమను ఎందుకు తిడు తున్నారో అర్థం కావడం లేదన్నారు. నిన్న ఆయన మాట్లాడిన మాటలు విన్న తర్వాత చిట్టినాయుడి చిప్ దొబ్బినట్లుగా అనిపించిందన్నారు. జాతీయ ప్రాజెక్టులను తాము అదానీకి ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలను తక్కువ అంచనా వేస్తూ... వాళ్లను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి చె ప్పిన మాటలను ఎవరూ విశ్వసిం చడం లేదన్నారు. రక్షణ శాఖ ఇచ్చిన ప్రాజెక్టులను తమకు ఆపాదిస్తున్నారని... మరి రాజ్‌నాథ్ సింగ్ ఏం చేస్తున్నట్లు

మిగతా 2లో



## ప్రజాస్వామ్యంలో మహిళల సాధికారిత నవశకం

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- సమాజానికి రాజ్యాంగం మూలస్తంభం
- రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏండ్లు
- పాత పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో ప్రత్యేక వేడుకలు

**తెలంగాణ ముచ్చట్లు ,నేషనల్ బ్యూరో:**

దేశ రాజ్యాంగం ఆమోదం పొంది నవంబర్ 26 తో 75 ఏళ్లు పూ ర్తయిన సందర్భంగా పాత పా ర్లమెంట్ సెంట్రల్ హాల్లో ప్రత్యేక వేడుకలు నిర్వ హించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్, ప్రధాని మోదీ, లో ఉప రాష్ట్రపతి లోక్సభ స్పీకర్ ఓం బిర్లా సహా లోక్సభ, రాజ్యసభ సభ్యులంతా పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రసంగించారు. సమా జానికి రాజ్యాంగం మూలస్తంభమని కొనియా దారు. ప్రజాస్వామ్య, గణతంత్ర సూత్రాల ఆధారంగా రాజ్యాంగ రూపకల్పన జరిగిందన్నా రు. రాజ్యాంగా నికి రాజేంద్రప్రసాద్, అంబేడ్కర్ మార్గనిర్దేశం చేశా రన్నారు. సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి లక్ష్యాలను సాధించగలిగామ ని రాష్ట్రపతి అన్నారు. మహిళా రిజర్వేషన్ల చట్టం గురించి

మిగతా 2లో

## రాహుల్ గాంధీకి బ్రిటన్ పౌరసత్వం..

- ఈ అంశాన్ని పరిశీలిస్తున్నామన్న కేంద్రం
- భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ నేత పిటిషన్
- స్పందన తెలియజేయాలని కేంద్రానికి అలహాబాద్ హైకోర్టు ఆదేశం
- డిసెంబర్ 19వ తేదీ లోగా నిర్ణయించాలన్న హైకోర్టు

మిగతా 2లో



## ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశం

**తెలంగాణ ముచ్చట్లు హైదరాబాద్ :**

రాష్ట్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొ నుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని, రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్లను, అధికారులను ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లతో మాట్లాడా రు. హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్

మిగతా 2లో



## మత్తు పదార్థాలకు అడ్డాగా హైదరాబాద్..

- భారీగా గంజాయి పట్టివేత
- మత్తు పదార్థాలకు అడ్డాగా హైదరాబాద్..
- భారీగా గంజాయి పట్టివేత

**తెలంగాణ ముచ్చట్లు హైదరాబాద్ :**

హైదరాబాద్ నగరం రోజురోజుకి మాదకద్రవ్యాల కు అడ్డాగా మారుతోందా అని అనిపిస్తోంది. గత కొద్దిరోజుల నుంచి నగర

మిగతా 2లో

## అన్ని అంశాల్లో తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది

- మిల్లులకు ధాన్యం కోసం లారీల ఇబ్బంది లేకుండా చూడాలి
- సన్నరకం పండించిన రైతులకు బోనస్ గా 500 రూపాయలు ఇవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు
- కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి : తుమ్మల నాగేశ్వర రావు



**తెలంగాణ ముచ్చట్లు హైదరాబాద్ :**

అన్ని అంశాల్లో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందని, గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు, పేమెంట్ సక్రమంగా జరుగుతున్నాయని కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మిల్లులకు ధాన్యం కోసం లారీల ఇబ్బంది లేకుండా చూడాలని మంత్రి

మిగతా 2లో



02

## నోటికాడ ముద్దను లాగేస్తరా?

- జర్నలిస్టులపై మీకెందుకంత కక్ష
- బీజేపీ అధికారంలోకొస్తే అర్హులందరికీ ఇండ్ల స్థలాలిస్తం
- కేంద్ర మంత్రి బండి సంజయ్

## 4 రాష్ట్రాల్లో 6 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల నగారా

- వచ్చే నెల 20న పోలింగ్
- ఏపీలో మూడు స్థానాలకు ఓటింగ్

**తెలంగాణ ముచ్చట్లు హైదరాబాద్ :**


నాలుగు రాష్ట్రాల్లో ఖాళీఅయిన ఆరు రాజ్యసభ ఎంపీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. ఏపీలో మూడు స్థానాలకు, పశ్చిమ బెంగాల్, హర్యానా, ఒడిశాలో ఒక్కో స్థానానికి వచ్చే నెల 20 న పోలింగ్ జరగనుందని ఈసీ ప్రకటించిం ది.

మిగతా 4లో




## ఈవీఎంలు మాకొద్దు బ్యాలెట్ పేపర్లే కావాలి

- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- బ్యాలెట్ పేపర్ ను తిరిగి వచ్చేందుకు
- మరో భారత్ జోడో యాత్ర



**తెలంగాణ ముచ్చట్లు ,న్యూఢిల్లీ, :**

ఎన్నికల నిర్వహణకు ఈవీఎంలు వద్దని, బ్యాలెట్ పేపర్లే తాము కోరుకుంటున్నట్లు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశంలో ఐక్యత కావాలంటే విద్వేషాలను విస్తరించడం మా నుకోవాలని బీజేపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో నిర్వహించిన 'సంవిధాన్ రక్షక్ అభియాన్' కార్యక్రమంలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. బ్యాలెట్ పేపర్ ను తిరిగి వచ్చేందుకు భారత్ జోడో యాత్ర తరహాలో ప్రచారం చేయాలని ఖర్గే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కొందరు రాజ్యాంగాన్ని పొగిడి, దానికి సమస్కరించి భక్తిని ప్రదర్శిస్తుంటారని ఖర్గే అన్నారు. లోపల మాత్రం రాజ్యాంగాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రజా స్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారన్నారు. ఈ యాత్రలో ఆయనతో పాటు సమాజంలోని అన్నివ ర్గాల ప్రజలు కదిలివచ్చారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల

మిగతా 2లో



07

## కొత్త విమానాశ్రయాలకు అనుమతులివ్వండి

- కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రికి సిఎం రేవంత్ విజ్ఞప్తి

**న్యూ ఢిల్లీ ప్రతినిధి,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణలో రెండో రాజధాని నగరంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్‌లో విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన అనుమతులను మంజూరు చేయడంతో పాటు తక్షణం పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర



# ప్రజాస్వామ్యంలో మహిళల సాధికారిత నవశకం

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీంతో ప్రజాస్వామ్యంలో మహిళా సాధికారితనవ శకాన్ని ప్రారంభించుకున్నా మని అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించి 15 మంది నారీమణుల సేవలను గుర్తుచే సుకున్నారు. ప్రసంగం అనంతరం సభ్యులందరితో కలిసి రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం చేశారు. అంతకుముందు రాజ్యాంగానికి సంబంధించిన రెండు పుస్తకాలు, 75 వసంతాలకు గుర్తుగా స్మారక పోస్టల్ స్టాంప్ను విడుదల చేశారు.

దేశం కంటే వ్యక్తిగత విశ్వాసాలు గొప్పవి కావు: ఉపరాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి జగదీప్ ధనడ్ మాట్లాడుతూ... దేశం కంటే వ్యక్తిగత విశ్వాసాలకు ప్రాధాన్యం ఇస్తే.. మనం సాధించుకున్న స్వాతంత్ర్యం ప్రమా దంలో పడుతుందని వ్యాఖ్యానించారు. అంతకు ముందు లోక్సభ స్పీకర్ ఓం బిర్లా ప్రారంభోప వ్యాసం చేశారు. నాడు రాజ్యాంగ సభలో సభ్యులు గౌరవంగా అభిప్రాయాలు పంచుకున్నారని, అదే సంప్రదాయాన్ని మనమంతా కొనసాగించాలని బిర్లా సూచించారు.



# మత్తు పదార్థాలకు అడ్డాగా హైదరాబాద్..

**మొదటి పేజీ తరువాయి**

పోలీసులు, ఎస్టిఎఫ్ పోలీసులు దాడుల నేపథ్యంలో పబ్బులు, ప్రవేట్ పార్టీలలో పెద్ద సంఖ్యలో ఈ మత్తు పదార్థాలు దొరుకుతున్నాయి. మరోవైపు కొందరు గంజాయి విక్రయించే గ్యాంగులు నగరంలో హల్చల్ చేస్తున్నాయి. ఎవరికైనా గంజాయి, డ్రగ్స్ కావాలంటే కేవలం ఫోన్ చేస్తే చాలు మీరు ఎక్కడ ఉన్నారో అక్కడికి డెలివరీ చేసేలా సేవలు అందిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే తాజాగా మరోసారి హైదరాబాద్ మహానగరంలో మత్తు పదార్థాలు దొరికాయి. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు చూస్తే..

గంజాయి, ఎండిఎంఎ, ఎల్ఎస్డీ బాస్ట్స్ ఏది కావాలన్నా ఇస్తామని కస్టమర్లకు ఫోన్లు చేస్తూ డ్రగ్స్ అమ్మకాలు జరిపే ముఠాను మంగళవారం ఎక్సైజ్ ఎస్టిఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. గోల్కండ ఎక్సైజ్ పోలీస్ పరిధిలోని షేక్పేట్, టోలీ చౌక్ ప్రాంతాల్లో కార్లలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్టిఎఫ్ సీఐ చంద్రశేఖర్గౌడ్ బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఒక కారులో ఒక యువతి, ఒక వ్యక్తి కూర్చోని ఉన్నారు. మరో వ్యక్తి స్కూటీపై వచ్చి గంజాయి ప్యాకెట్ను కారులో ఉన్న వ్యక్తులకు ఇస్తూ ఉండగా.. ఎక్సైజ్ ఎస్టిఎఫ్ పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. స్కూటీపై వచ్చిన వ్యక్తి వద్ద నుంచి ఒక కిలో గంజాయి స్వాధీనం చేసుకున్న, అనంతరం కారులో తనిఖీలు నిర్వహించగా అందులో 1.7 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దింతో మొత్తంగా 2.7 కిలోల గంజాయి, 11గ్రాముల ఎండిఎంఎ, 3 ఎల్ఎస్డీ బాస్ట్స్ లభించాయి.

గంజాయి, డ్రగ్స్ అమ్మకాలు జరుపుతూ పట్టుబడిన నిందితుల్లో సాయి బాబు, వెంకటరెడ్డి, సోనియా ఎలిషా అలియాస్ ప్రియాంకలను అరెస్టు చేసి గోల్కండ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. డ్రగ్స్ను ఎస్టిఎఫ్ సీఐ చంద్రశేఖర్గౌడ్, ఎస్సై శ్రీనివాస్, శ్రీకాంత్, సాయి కుమార్, కరణ్, ప్రసాద్, తరుణి, నిఖిల్ లు పట్టుకున్నారు. ఒకే చోటు మూడు రకాల డ్రగ్స్ను అమ్మకాలు జరుపుతున్న నిందితులను పట్టుకున్న ఎస్టిఎఫ్ సిబ్బందని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్రెడ్డి, అసిస్టేంట్ డైరెక్టర్ అనిల్ కుమార్రెడ్డి అభినందించారు.

# అన్ని అంశాల్లో తెలంగాణ నంబర్ వన్గా ఉంది

**మొదటి పేజీ తరువాయి**

తుమ్మల నాగేశ్వర రావు. సన్నరకం పండించిన రైతులకు బోనస్ గా 500 రూపాయలు ఇవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. గిట్టుబాటుధర కంటే మార్కెట్ ధర తక్కువగా ఉన్న ప్రతి సందర్భంలో ఈ ప్రజా ప్రభుత్వం అన్ని పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసిందని, రాష్ట్రంలో 66లక్షల ఎకరాల్లో ధాన్యం పండించారన్నారు.

ఇంకా 20 లక్షల ఎకరాల్లో పంట కోయాల్సి ఉందని, సరిహద్దు జిల్లాల్లో నుంచి బోనస్ కోసం ధాన్యం రాష్ట్రంలోకి వస్తుంది. ఆ ధాన్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు. ఈనెల 30వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు పండగను జరుపబోతున్నామని, దానిని పురస్కరించుకొని 28, 29, 30 తేదీల్లో మహబూబ్ నగర్ లో వ్యవసాయ అనుబంధ రంగాల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసామన్నారు. ఈనెల 30న జరిగే రైతు పండుగను కలెక్టర్లు అందరు సమన్వయం చేసుకుంటూ కా



ర్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన వ్యాఖ్యానించారు.

# ఏపీ పోలీసుల గాలింపుపై డైరెక్టర్ ఆర్జీవీ. స్పందన

- **ఈ కేసులకు నేనే భయపడడం లేదు అంటూ ఓ వీడియో రిలీజ్ చేసిన ఆర్జీవీ**
- **నేను సంవత్సరం క్రితం ఏవో ట్వీట్స్ పెట్టాను అని అలిగేషన్**
- **ప్రస్తుతం రాజకీయ నాయకులు పోలీసులను ఆయుధంగా చేసుకొని పాలన చేస్తున్నారు**
- **ప్రస్తుతం ఓ మూవీ షూటింగ్లో ఉన్నా**
- **నిర్మాతకు నష్టం వస్తుందనే విచారణకు ప్రస్తుతం రాలేకపోతున్నా : వీడియోలో ఆర్జీవీ**

**తెలంగాణ ముచ్చట్లు హైదరాబాద్ :**



ఏపీ పోలీసుల గాలింపుపై డైరెక్టర్ RGV స్పందించారు. ఈ కేసులకు నేనే భయపడడం లేదు అంటూ ఓ వీడియో రిలీజ్ చేశారు ఆర్జీవీ. మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో వర్మపై అభ్యంతరకర పోస్టుల కేసు నమోదైంది. టీడీపీ కార్యకర్తలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, రామ్ గోపాల్ వర్మ తన సినిమా వ్యూహం ప్రచారం సమయంలో వైసీపీ ప్రభుత్వాన్ని తక్కువచేసేలా సోషల్ మీడియాలో పోస్టులు చేశారు. అలాగే, చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్ వంటి నేతల ఫోటోలను మార్ఫ్ చేసి ప్రచారం చేశారన్న ఆరోపణలతో పోలీసులు చర్యలు ప్రారంభించారు. ప్రకాశం పోలీసులు రెండు దఫాలుగా ఆర్జీవీకి నోటీసులు అందజేశారు. మొదట నోటీసులకు గడువు కావాలని కోరిన వర్మ, ఆ తర్వాత విచారణకు హాజరుకాలేదు. ఇంతలో, పోలీసులు ఆయన ఇంటికి వెళ్లి ఎదురు చూసినప్పటికీ, ఆయన షూటింగ్ నిమిత్తం వెళ్లిపోయినట్లు తేలింది.తనకు వచ్చిన నోటీసులకు చట్టపరంగా సమాధానమిస్తానని తెలిపారు. కేసులను తాను భయపడుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని అన్నారు. గత సంవత్సర క్రితం చేసిన ట్వీట్ కారణంగా, వ్యక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని కేసు పెట్టడం విచిత్రమని పేర్కొన్నారు. నేను ట్వీట్స్ పెట్టిన వారికి కాకుండా సంబంధం లేని వారి మనోభావాలు దెబ్బతింటే ఈ కేసులు, సెక్షన్లు ఎలా వర్తిస్తాయి? ప్రస్తుతం రాజకీయ నాయకులు పోలీసులను ఆయుధంగా చేసుకొని పాలన చేస్తున్నారు. ప్రస్తుతం ఓ మూవీ షూటింగ్లో ఉన్నా. నిర్మాతకు నష్టం వస్తుందనే విచారణకు ప్రస్తుతం రాలేకపోతున్నా అని ఆయన వీడియోలో పేర్కొన్నారు. తనపై సెక్షన్ల ప్రభావం ఏ విధంగా ఉంటాయో చూడాల్సి ఉందని వర్మ అన్నారు. ప్రస్తుతం తాను సినిమా షూటింగ్లలో ఉండటంతో, ఈ కేసులపై తన విధానాన్ని చట్టపరంగా కొనసాగిస్తానని చెప్పారు. వర్మ వ్యాఖ్యల నేపథ్యంలో, ప్రకాశం జిల్లా పోలీసులు తదుపరి చర్యలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది.



# అదానీకి మేము రెడ్ సిగ్నల్ చూపిస్తే.. రేవంత్ రెడ్ కార్పేట్ వేస్తుండు

**మొదటి పేజీ తరువాయి**

అని చురక అంటించారు. కేంద్రం ఇచ్చిన ప్రాజెక్టులను తాము ఇచ్చినట్లుగా చెప్పడం ఏమిటన్నారు. చిట్టినాయుడు ఓ మూర్ఖుడు అని... ఆయన ఎవరు చెప్పినా వినరని ఎద్దేవా చేశారు. తమ హయాంలో మైక్రోసాఫ్ట్ నుంచి పెట్టుబడులు తీసుకువచ్చామన్నారు. మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ను తాము తీసుకువస్తే అదానీ డేటా సెంటర్ అని సీఎం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సబ్జెక్ట్ తెలియకుండా ఏది పడితే అది మాట్లాడితే తెలంగాణ గౌరవం తగ్గుతుందన్నారు. తానేదో అదానీని కలిశానని రేవంత్ రెడ్డి ఫొటో రిలీజ్ చేశారని, తాను దావోస్లో ఆయనను కలిశానని, సోషల్ మీడియాలో కూడా పోస్ట్ చేశానని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డిలా ఇంటికి పిలిపించుకొని నాలుగు గంటలు రహస్యంగా మాట్లాడలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డిలా కాళ్లు పట్టుకొనే పనులు తాము చేయలేదన్నారు. కొండారెడ్డిపల్లిలో రేవంత్ రెడ్డి గెలుపు కోసం పని చేసిన మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. రేవంత్ రెడ్డి ఓ శాడిస్ట్ సీఎం అని విమర్శించారు.



# ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని అంశాల్లో తెలంగాణ నంబర్ వన్ గా ఉంది. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయన్నారు. సన్న, దొడ్డు రకాలను వేరువేరుగా సేకరించాలని, ధాన్యం విక్రయించిన రైతుకు చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని, సన్న రకాలకు బోనస్ ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సి.ఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలకు కేటాయించిన ఇన్చార్జి మంత్రులు, ఇన్చార్జి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ధాన్యం కొనుగోళ్ల తీరును పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన నివేదికను ప్రతిరోజు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, మిల్లులకు ధాన్యం కోసం లారీల ఇబ్బంది లేకుండా చూడాలి. సన్నరకం పండించిన రైతులకు బోనస్ గా 500 రూపాయలు ఇవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గిట్టుబాటుధర కంటే మార్కెట్ ధర తక్కువగా ఉన్న ప్రతి సందర్భంలో ఈ ప్రజా ప్రభుత్వం అన్ని పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేలా భరోసా కల్పించాలని స్పష్టం చేశారు. 'రాష్ట్రంలో 66లక్షల ఎకరాల్లో ధాన్యం పండించారు. ఇంకా 20 లక్షల ఎకరాల్లో పంట కోయాల్సి ఉంది. సరిహద్దు జిల్లాల్లో నుంచి బోనస్ కోసం ధాన్యం రాష్ట్రంలోకి వస్తుంది. ఆ ధాన్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి' అని హెచ్చరించారు. .ఈనెల 30వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు పండగను జరుపబోతున్నాం. దానిని పురస్కరించుకొని 28, 29, 30 తేదీల్లో మహబూబ్ నగర్ లో వ్యవసాయ అనుబంధ రంగాల ఎగ్జిబిషన్ ఏర్పాటు, వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, యాంత్రీకరణ, ఆదర్శ రైతులతో రైతు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈనెల 30న జరిగే రైతు పండుగను కలెక్టర్లు అందరు సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు.

# రాహుల్ గాంధీకి బ్రిటన్ పౌరసత్వం..

**మొదటి పేజీ తరువాయి**

రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడంటూ ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆయన పౌరసత్వం అంశాన్ని పరిశీలిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని, కాబట్టి ఆయన భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలని పిటిషన్ దాఖలైంది.

బీజేపీ నేత, న్యాయవాది విఘ్నేష్ శిశిర్ అలహాబాద్ హైకోర్టులో ఈ పిటిషన్ వేశారు. ఆయన పౌరసత్వం అంశంపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. దీనిపై స్పందన తెలియజేయాలని కేంద్రాన్ని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. డిసెంబర్ 19వ తేదీ లోగా నిర్ణయించాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

పిటిషనర్ శిశిర్ మాట్లాడుతూ... రాహుల్ గాంధీకి భారత్తో పాటు యూకేలో పౌరసత్వం ఉందనేందుకు ఆధారాలు లభించాయన్నారు. ఆధారాలను కోర్టుకు సమర్పించినట్లు తెలిపారు. భారత చట్టాల




ప్రకారం ఒక పౌరుడికి భారత్తో పాటు మరో దేశంలో పౌరసత్వం ఉండకూడదని గుర్తు చేశారు. అలా ఉంటే ఒక దేశ పౌరసత్వం రద్దవుతుందన్నారు. ఈ క్రమంలో రాహుల్ పౌరసత్వాన్ని భారత ప్రభుత్వం రద్దు చేస్తుందని భావిస్తున్నామన్నారు.

# ఈవీఎంలు మాకొద్దు బ్యాలెట్ పేపర్లే కావాలి

**మొదటి పేజీ తరువాయి**

బాటలో అడ్డుగోడ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల బాటలో అడ్డుగా ఉన్న గోడను ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ మరింత బలోపేతం చేస్తున్నాయని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ గోడను బలహీనం చేసేందుకు యూపీఏ ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో చేయలేకపోయిందని అంగీకరించారు. సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ గాంధీ పార్లమెంటులో జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు.. 'మోదీ రాజ్యాంగం చదవలేదు'

ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగం చదవలేదని, అందుకు తాను గ్యారంటీ అని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధాని మోదీ రాజ్యాంగం చదివి ఉంటే ఇలా చేయరని. రాహుల్ పేర్కొన్నారు. దేశంలోని మొత్తం వ్యవస్థ దళితులు, ఆదివాసీలు, వెనుకబడివర్గాలకు వ్యతిరేకంగా ఉందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల మార్గంలో ఉన్న అడ్డుగోడ క్రమంగా బలపడుతోందన్నారు. తాము ఆ గోడను బలహీనం



చేసేందుకు ప్రయత్నిస్తే, బీజేపీ మాత్రం కాంక్రీట్ తో బలోపేతం చేస్తోందన్నారు. తెలంగాణలో నిర్వహిస్తున్న కులగణనను చారిత్రాత్మక ముందడుగుగా అభివర్ణించిన రాహుల్, కాంగ్రెస్ అధికారం వచ్చిన రాష్ట్రాల్లో ఆ పని చేస్తుందని తేల్చిచెప్పారు.

# నోటికాడ ముద్దను లాగేస్తరా?

- **జర్నలిస్టులపై మీకెందుకంత కక్ష**
- **బీజేపీ అధికారంలోకొస్తే అర్హులందరికీ ఇండ్ల స్థలాలిస్తం**

**తెలంగాణ ముచ్చట్లు హైదరాబాద్ :**

జీహెచ్ఎంసీలో హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులు రద్దు చేస్తూసు ప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర మంత్రి బండి సంజయ్స్పం దించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష నిలదీశారు. డబ్బులు చెల్లించి కొనుక్కున్నా.. ఇండ్ల స్థలాలు రాకుండా చేస్తారా? అని ఫైర్ అయ్యారు. సుప్రీంకోర్టు తీర్పునకు ముమ్మాటి కీ బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులే కారణమని

మండిపడ్డారు. 'జర్న లిస్టుల నోటికాడ ముద్దను లాగేస్తారా? మేనిఫెస్టో హామీ మేరకు వారికి ఇండ్ల స్థలాలివ్వాల్సిందే. ప్రభుత్వ విచక్షణ అధికా రాన్ని ఉపయోగించి జర్నలిస్టులను ఆదుకో వాలి. లేనిపక్షంలో వారితో కలిసి ఉద్యమిస్తం. బీఆర్ఎస్కు పట్టిన



గతే కాంగ్రెస్కు పట్టిస్తం. జర్నలిస్టులారా? ఆందోళన చెందకండి..మీకు అండగా మేం ఉంటం. బీజేపీ అధికారంలోకి రాగానే జేఎన్జే సొసైటీ సహా అర్హులందరికీ ఇండ్ల స్థలాలిస్తం' అని హామీ ఇచ్చారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# ఇచ్చిన హామీలన్నింటిని కచ్చితంగా అమలు చేస్తాం





- **మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సీఎం ప్రత్యేక చొరువా.**
- **రానున్న రోజులలో మరో మూడు పథకాలను అమలు చేస్తాం.**
- **జనవరి నుండి సన్న బియ్యం పంపిణీ.**
- **కోట్లాది రూపాయలతో రోడ్లు భవన నిర్మాణ పనులు.**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:**ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసి తీరుతామని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులోని జాతీయ రహదారి నుండి సిఆర్పిఎఫ్ బెటాలియన్ వరకు 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, 50 లక్షల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లు, ఇంచర్ల గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇచ్చిన హామీలలో కొన్ని పథకాలను ఇప్పటికే అమలు చేస్తున్నామని, రానున్నరోజులలో రైతు బంధు, రైతు భరోసా, మహిళలకు 2500 రూపాయల పింఛన్ పెంపు పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం కొందరికి నచ్చడం లేదని, పేద మహిళలు ఆర్థికంగా నష్టపోకుండా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ జనవరి మాసం నుండి సన్న బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ సైతం ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. ఇప్పటికే 18 వేల కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ పథకంలో పంపిణీ చేశామని, రానున్న రోజులలో మరో 10 వేల కోట్ల రూపాయలు కేటాయించి రుణమాఫీ కానీ రైతులకు అందిస్తామని అన్నారు. మహిళా సంఘాల వారు ఆర్థికంగా ఎదగడానికి పలు రకాల వ్యాపారులు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ఇటీవల కాలంలో 150 బస్సులను మహిళా సంఘాలకు కేటాయించడం జరిగిందని వివరించారు. గత పాలకులు చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే సంక్షేమ ఫలాలను అర్హులకు అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగులకు 53 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, రానున్న రోజులలో ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకంలో కూలి పనులు చేస్తున్న కూలీలకు సంవత్సరానికి 12 వేలు అందిస్తామని, ప్రతి ఇంట్లో మహిళలు బాగుంటేనే ఇల్లు, గ్రామము, దేశము బాగుంటుందని అన్నారు. రానున్న రోజులలో ఇంచర్ల గ్రామంలో ఐదు కోట్ల రూపాయలతో జిల్లా సమాఖ్య భవనాన్ని నిర్మిస్తామని, జిల్లా పర్యాటక ప్రాంతంగా పురోగతి చెందుతున్నదని దానికి అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని మంత్రి తెలిపారు. భవన, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత తొ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని హాజరైన అధికారులతో గ్రామ ప్రజలతో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఉపాధి హామీ పథకం లో భాగంగా వంద రోజులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ శుభ్రంగా ఉంచిన గ్రామపంచాయతీ సిబ్బందిని మంత్రి సత్కరించారు.అనంతరం ఇంచర్ల గ్రామంలో ఎన్ హెచ్ రోడ్డు నుండి సిఆర్పిఎఫ్ బెటాలియన్ వరకు 35 లక్షల నిధులతో నూతన సి.సి. రోడ్డు నిర్మాణము, 50 లక్షల నిధులతో అంతర్గత సి.సి. రోడ్డు, ఇంచర్ల గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయితీ భవనం నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, డిప్యూటి కామాండెంట్ ఎన్ పి రజిత, అసిస్టెంట్ కామాండెంట్ చామి నారాయణ, సుబేదార్ మేజర్ మని బాబు, ఎం పి డి ఓ రామకృష్ణ, ఎం పి ఓ రహీం, ప్రజా ప్రతినిధులు, మహిళ సంఘ సభ్యులు, ఉపాధి హామీ లబ్ధిదారులు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రోడ్లు అద్వాన్నంగా మారాయి



- **దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి**
- **అందోల్ నియోజకవర్గం లో 30 కోట్లతో రోడ్ల మరమ్మతులకు శంకుస్థాపన.**
- **రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల పునర్నిర్మాణం పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.**
- **కుల గణన పూర్తి కావస్తున్నది. త్వరలో ప్రభుత్వానికి నివేదిక.**
- **చలికాలం దృష్ట్యా సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు మెరుగైన వస్తువులు కల్పించాలి.**
- **విద్యార్థులకు బ్లాంకెట్లు, స్వెటర్ల పంపిణీకి చర్యలు.**
- **విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుంది.**

**అందోల్,తెలంగాణ ముచ్చట్లు:**గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రోడ్ల మరమ్మత్తులు లేక రాష్ట్రంలో రోడ్లన్నీ అద్వాన్నంగా తయారయ్యాయి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం అందోల్ నియోజకవర్గంలో సుమారు 30 కోట్లతో వివిధ రోడ్డు పునర్నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో రోడ్లు మరమత్తు పనులు చేపట్టకపోవడం తో రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయి అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల పునర్నిర్మాణ పనుల్లో ఉందన్నారు. అందులో నియోజకవర్గంలో మంగళవారం రూ.30 కోట్లతో వివిధ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు. మంగళవారం పుల్కల్ మండలం కోడూరు ఎక్స్ రోడ్డు నుండి కొండారెడ్డిపల్లి ఎక్స్ రోడ్ వరకు కోట్లతో, డాకుర్ పిడబ్ల్యుడి రోడ్డు నుండి పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్ వరకు కోట్లతో, రోళ్ల పహాడ్ గేట్ నుండి గ్రామం వరకు కోట్లతో రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి దామోదర్ శంకుస్థాపన చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కులగనున కార్యక్రమం పూర్తికావస్తుందన్నారు. సామాజిక ఇంటింటి సర్వే పూర్తికాగానే ప్రభుత్వం నీకు నివేదిక అందజేయున్నట్లు తెలిపారు. చలికాలంను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గురుకుల పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గురుకుల పాఠశాల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు మేస్చార్జీలు పెంచిందన్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించేలా చర్యలు చేపట్టిందన్నారు. చలికాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, పంచాయతీ రాజ్, ఎస్ ఈ జగదీశ్, ఆర్ డి ఓ పాండు, మండల ప్రత్యేక అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# 17 ఏళ్ళ బాలికపై అత్యాచారం.. నలుగురు ఉపాధ్యాయులు అరెస్ట్

**తెలంగాణ ముచ్చట్లు:**

మహేంద్రఘడ్‌లో జరిగిన ఘనపై పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం కేసులో ముగ్గురు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో పాటు మొత్తం నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నవంబర్ 15, 22 తేదీల్లో జనక్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలికపై రెండు సార్లు ఈ టీచర్లు రేప్ చేశారు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీని మీద కేసు నమోదు చేసిన పోలీసులు...దర్యాప్తు తర్వాత నిందితులను ఈరోజు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో దేవ్‌గఢ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు అశోక్ కుమార్ కుష్వాహా, కుశాల్ సింగ్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవేంద్ర సింగ్ కుష్వాహా, అటవీశాఖ ఉద్యోగి బన్వరి సింగ్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు మహేంద్రగఢ్ లోని.. భరత్‌పుర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో 11వ తరగతి చదువుతోంది. బాలికల పాఠశాలలో చదువుతున్న ఈమెను...చదువులో సాయం చేస్తానని నమ్మించిన రవేంద్ర అనే టీచర్ నవంబర్ 15న తన కారులో ఎక్కించుకుని కుశాల్ అనే మరో టీచర్ ఇంటికి తీసుకుని వెళ్ళాడు. అయితే రవేంద్ర మరో ఇద్దరు ఉపాధ్యాయులు ఆమె విషయంలో ముందే ప్లాన్ వేసుకున్నారు. దాని ప్రకారం అశోక్ అనే వ్యక్తి అప్పటికే కుశాల్ ఇంటికి చేరుకున్నాడు. అక్కడ ఈ ముగ్గురూ కలిసి బాలికపై అత్యాచారానికి ఒడిగట్టారు. దాని తరువాత నిందితులు ఈ ఘటనను తమ మొబైల్ ఫోన్లలో రికార్డు చేసి.. ఈ విషయం ఎవరికైనా చెబితే వీడియోలను సర్క్యులేట్ చేస్తామని బెదిరించారు. ఆ తర్వాత నవంబర్ 22న నిందితులు బాలికను మరోసారి బ్లాక్‌మెయిల్ చేసి బన్వారి ఉంటున్న నివాసానికి తీసుకెళ్లి అక్కడ అత్యాచారానికి పాల్పడ్డారు. తనపై జరిగిన దురాగతాన్ని బాలిక ధైర్యంగా తన తల్లిదండ్రులకు చెప్పడంతో పోలీసులను ఆశ్రయించారు. ఈ నలుగురు నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురు ఉపాధ్యాయుల్ని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారని తెలిపారు.

# ఉగ్రవాదానికి భారత్ బదులిస్తుంది:మోదీ

**తెలంగాణ ముచ్చట్లు ,న్యూఢిల్లీ, :**

భారతదేశం రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ళు గడిచింది. దీనిని పురస్కరించుకుని ఢిల్లీలోని సుప్రీం కోర్టులో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ప్రధాని మోదీతో పాటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా పాల్గొన్నారు. రాజ్యాంగమే మనకు మార్గదర్శి. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ళయింది. భారత రాజ్యాంగం కాల పరీక్షకు నిలిచింది. రాజ్యాంగం అంటే కేవలం పత్రం కాదు.. ప్రజాస్వామ్య దీపిక. రాజ్యాంగం, రాజ్యాంగ నిర్మాతలకు శిరస్సువంచి నమస్కరిస్తున్నా అంటూ మోదీ మాట్లాడారు.దేశంలో అన్ని చోట్లా రాజ్యాంగమే అమలు అవుతుందని గట్టిగా చెప్పారు. జమ్మూ-కాశ్మీర్‌లో ఇప్పుడు రాజ్యాంగం పూర్తిగా అమలులోకి వచ్చింది. ఇప్పుడు అక్కడ ఉగ్రవాదానికి ధీటుగా బదులిస్తామని మోదీ హెచ్చరించారు. అన్నింటికన్నా, అందరికన్నా దేశమే ముందు అన్న భావనను



రాజ్యాంగం సజీవంగా ఉంచుతుంది అని మోదీ అన్నారు. ముంబయి మారణ హోమం దుర్ఘటన ఇదే రోజు జరిగింది.. ఆ విషాద ఘటనలో మృతిచెందిన వారికి నివాళులర్పిస్తున్నా అని అన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రావిణ్య

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లాలో ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి పరిధిలోని ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి ధాన్యానికి సంబంధించిన వివరాలను వ్యవసాయ అధికారులను, ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం వస్తుందని వివరాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. 40కి పైగా మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, పౌరసరఫరాల శాఖ మేనేజర్ మహేందర్, ఏడిఏ లక్ష్మీనారాయణ, ఏవో పద్మ, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శంకుస్థాపన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు** డిసెంబర్ 5న నిర్వహించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం రఘునాథపాలెం వద్ద నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ ప్రదేశంను పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నారని, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మెడికల్ విద్యార్థుల అవసరాల దృష్టా నూతన వైద్య కళాశాల భవన నిర్మాణం కోసం రఘునాథపాలెం వద్ద భవన నిర్మాణ పనులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మంత్రులతో శంకుస్థాపనకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన ఉంటే దానికి తగ్గ ఏర్పాట్లను కూడా సిద్ధం చేస్తామని తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభా స్థలం, సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రాజేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, అధికారులు, తదితరులు ఉన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

- **ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం క్రింద మెదక్ జిల్లాకు 5 కోట్ల 40 లక్షలు మంజూరు**
- **ప్రభుత్వ పాఠశాల్లో టాయిలెట్స్ క్రింద 12 లక్షలు**
- **సిసిరోడ్ల నిర్మాణం కు 3 కోట్ల 60 లక్షలు**
- **గ్రామపంచాయితీ బిల్డింగ్ ల నిర్మాణం కొరకు 1 కోటి 20 లక్షలు**
- **అంగన్ వాడీల బిల్డింగ్ ల నిర్మాణం కొరకు 48 లక్షలు మంజూరు**

**మెదక్,తెలంగాణ ముచ్చట్లు:**ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం క్రింద మెదక్ జిల్లాకు 5 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు అయినట్టు మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ నియోజక వర్గంలోని పలు మండలాల్లో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గోన్న ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడారు. మెదక్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాల్లో నూతనంగా టాయిలెట్స్ నిర్మాణం చేపట్టేందుకు 12 లక్షల రూపాయలు, అదే విధంగా జిల్లాలో సిసి రోడ్ల నిర్మాణం కు 3 కోట్ల 60 లక్షల రూపాయలు, గ్రామపంచాయితీ బిల్డింగ్ ల నిర్మాణం కొరకు 1 కోటి 20 లక్షలతో పాటు అంగన్ వాడీల బిల్డింగ్ ల నిర్మాణం కొరకు 48 లక్షల రూపాయలు మంజూరు అయినట్టు ఆయన తెలిపారు. అంతే కాకుండా మెదక్ జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజా విజయోత్సవాల్లో పాల్గోన్న ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్మంగళవారం మెదక్ నియోజక వర్గంలోని పాపన్నపేట మండలంలో ప్రజావిజయోత్సవాల్లో భాగంగా ఎల్లాపూర్ గ్రామంలో సిఆర్ఆర్ పథకం ద్వారా మంజూరు అయిన రోడ్డు పనులకు ఆయన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శంఖుస్థాపన చేశారు. అదే విధంగా హావేళిఘణాపురం మండల కేంద్రంలో



ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం క్రింద సిసి రోడ్డు పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, నర్సింలు, భరత్, శ్రీధర్, హావేలిఘణపురం మండల నాయకులు లక్కరు శ్రీనివాస్, బాలకిషన్, పరుశురాం, అక్బర్, శ్రీకాంత్, రాంచందర్, పద్మారావు, పోశెట్టి, రాము, యాదగిరి, మెదక్ మండల నాయకులు శ్రీనివాస్ చౌదరి, పేరూర్ శంకర్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయవద్దు..

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలోని జి.ఆర్.ఆర్. ఇండస్ట్రీ, తల్లంపాడు గ్రామంలోని శ్రీ బాలాజీ, పొన్నెకల్ గ్రామంలోని జి.ఆర్.ఆర్. జిన్నింగ్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, ఎంత సమయం తీసుకుంటుంది, తేమ పరీక్ష లను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 648 మంది రైతుల నుంచి 8 వేల 487 మెట్రిక్ టన్నుల పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రైతులు జిన్నింగ్ మిల్ వద్ద ఎదురుచూసే అవకాశం రానివ్వకుండా ఉదయం పూట వచ్చిన నాణ్యమైన పత్తిని ఆ రోజే కొనుగోలు చేస్తున్నామని అన్నారు.పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాళ్ల 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాళ్లకు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని, 12 కంటే ఎక్కువ తేమ శాతం ఉంటే కొనుగోలు చేయబోమని అదనపు కలెక్టర్ రైతులకు తెలిపారు. పత్తి రైతులందరూ తమ యొక్క పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, మంచి పత్తి చెడు పత్తి కల్వకుండా వేర్వేరుగా తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు కొనుగోలు పత్తి, ఎంతమంది రైతులు, సరాసరి తేమ, సరాసరి ధర చెల్లించింది పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, సిసిఐ ప్రతినిధి అవినాష్, మార్కెట్ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, వీరాంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆదర్శ్, హిమబిందు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మోడల్ స్కూల్ లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు లోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అధికారులను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతినిధులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులకు పాఠం చెబుతుండగా కలెక్టర్ పాఠ్యాంశ బోధన తీరును పరిశీలించారు. పాఠశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ముల్కనూర్ లోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులు, వసతుల కల్పన నిమిత్తం రూ. 30 లక్షలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులలో విద్యుత్ పనులు పూర్తయ్యాయని, టాయిలెట్స్ మరమ్మతు పనులు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. ఫ్లోరింగ్ పనులు నడుస్తున్నాయని అన్నారు. పాఠశాలలో కొనసాగుతున్న ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన వచ్చేనెల నాటికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం వండుతున్న కిచెన్ షెడ్ కు సంబంధించి మిగిలి ఉన్న ఫ్లాట్ ఫాం పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో హ్యాండ్ వాష్ ఏరియా, తదితర పనులను కూడా వచ్చే పది రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రమాణాల ప్రకారం పౌష్టికాహారం నాణ్యతతో అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో పౌష్టిక ఆహారం అందుతుందా లేదా అనేందుకు జిల్లా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కమిటీని నియమించినట్లు చెప్పారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో భోజనం అందిస్తున్నారా లేదా అనేది పరిశీలించినట్లు పేర్కొన్నారు. మెనూ ప్రకారం అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని పరిశీలించేందుకు ఒక్కో మండల స్థాయి అధికారికి మూడు నాలుగు పాఠశాలలను కేటాయించినట్లు తెలిపారు. అధికారుల కేటాయించిన విధంగా మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేసేందుకు బాధ్యతలను అప్పగించినట్లు చెప్పారు. రెగ్యులర్ గా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సామాజిక ఆర్థిక సర్వే డేటా ఎంట్రీ కేంద్రాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించినట్లు చెప్పారు. వంద శాతం సర్వే జిల్లాలో పూర్తయిందని, అర్బన్ ఏరియాలో తాళాలు వేసి ఉన్నాయి ఇళ్లలో కొన్నిమాత్రమే మిగిలి ఉన్నాయన్నారు. వీటిని కూడా మూడు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో డేటా ఎంట్రీ ప్రక్రియ మొదలైందన్నారు. సర్వే వివరాల డేటా ఎంట్రీ కూడా ఆరు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ముల్కనూరులోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ కళాశాల లో విద్యార్థులతో కలిసి కలెక్టర్ ప్రావిణ్య మధ్యాహ్న భోజనం చేశారు.విద్యార్థులతోకలెక్టర్మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వాసంతి, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఏఈ వినయ్, పాఠశాల ప్రిన్సిపల్ ఎండి రెహమాన్ ముజీబ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## 4 రాష్ట్రాల్లో 6 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి వైసీపీ తరపున రాజ్యసభ సభ్యులుగా కొనసాగిన బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ తమ సభ్యత్వాలకు రాజీనామా చేసి టీడీపీలో చేరారు. అలాగే బీసీ సంఘాల ప్రతినిధిగా వైసీపీ తరపున ఎంపీగా కొనసాగిన ఆర్ కృష్ణయ్య కూడా తన సభ్యత్వానికి రాజీనమా చేశారు. త్వరలోనే తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ మూడు స్థానాలతో పాటు సుజిత్ కు మార్ (ఒడిశా), జవహర్ సిర్కర్ (పశ్చిమ బెంగాల్), క్రిషన్ లాల్ పన్వర్ (హర్యానా) స్థానాలకు పోలింగ్ జరుగుతుందని ఈసీ తెలిపింది.

**షెడ్యూల్ ఇలా..**

నోటిఫికేషన్ డిసెంబర్ 3

నామినేషన్లకు ఆఖరు డిసెంబర్ 10

పరిశీలన డిసెంబర్ 11

ఉపసంహరణ డిసెంబర్ 13

పోలింగ్/కౌంటింగ్ డిసెంబర్ 20

# అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేర్చాలనే తపనతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది

- బి.టి రోడ్డు,హై లెవల్ వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క,
- ములుగు,భూపాలపల్లి నియోజకవర్గాలు నాకు రెండు కళ్ళు
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి దనసరి అనసూయ సీతక్క




**భూపాలపల్లి,తెలంగాణ ముచ్చట్లు:** అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేర్చాలనే తపనతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది మంత్రి సీతక్క అన్నారు.గణపురం మండలకేంద్రంలో జరిగిన ప్రజాపాలన విజయోత్సవ సభకు మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తూ,కష్టపడుతున్న వ్యక్తి గండ్ర సత్యనారాయణ రావు అని పేర్కొన్నారు.శాసన సభ్యుని తపనంత అభివృద్ధి చేయడమే లక్ష్యమని, ప్రజానాయకుడు సత్యనారాయణ రావు అని కొనియాడారు. నేటికీ రాజ్యాంగం ఏర్పాటు జరిగి 75 సంవత్సరాలు పూర్తి అవుతుందని ఈ శుభ సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహించుకోవడం చాలా గర్వంగా ఉందని, ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం లేకుంటే భారతీయులకు ఎవరికి ప్రశ్నించే,జీవించే అందరూ సమానమనే హక్కులు లేకుండా పోయేవని తెలిపారు. మహనీయుడు డా. బిఆర్ అంబేద్కర్ మనకు రాజ్యాంగాన్ని అందిస్తే దాన్ని ఆమోదించినటువంటి మహనీయుడు నెహ్రూ అని అన్నారు. నెహ్రూ కుటుంబం పేదలకు భూములు పంచాలి, సమానత్వం ఇవ్వాలి, రిజర్వేషన్స్ అమలు, అభివృద్ధి చేయాలని తపన బడిన కుటుంబం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి వడ్డీ లేకుండా మహిళా సంఘాలకి రుణాలు ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200లోపు యూనిట్లు ఉచిత కరెంటు, పరిశ్రమలు ఏర్పాటు, యునిఫామ్స్ కుట్టే పనులు, మహిళా క్యాంటీన్లు, మహిళలకు పౌల్ట్రీ ఫామ్స్, గేదెలు పెంపకం వంటి వ్యాపారాలు చేసేందుకు 19 రకాల వ్యాపారాలకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉంటే ఆ కుటుంబ సంతోషంగా ఉంటుందని... ఆ కుటుంబం సంతోషంగా ఉంటే ... ఆ ఊరు ఆ ప్రాంతం సంతోషంగా ఉంటుందని కాబట్టే ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. డా. బిఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రకారం ఏ సమాజం అయితే మహిళల అభివృద్ధి పథంలో ముందుతుంటారో ఆ సమాజం అభివృద్ధి చెందినట్లు అని తెలిపారు. ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నట్లు తెలిపారు. డిసెంబర్ 9వ తేదీన నుండి మహిళలు హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం అని చెప్పి ఊరుకో ఉద్యోగం కూడా ఇవ్వలేదని, కానీ ఈ ప్రభుత్వం సంవత్సరంలోపే 53 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. పిల్లలకు ఉద్యోగాలు, రైతులకు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రైతులకు రుణమాఫీ చేయలేదని కానీ 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ ఈ ప్రభుత్వం చేసినట్లు తెలిపారు. 2.లక్ష లకు పైబడిన మిగిలిన రుణాలను కూడా లెక్కలు వేయడం జరిగిందని దాదాపు 10 వేల కోట్లు ఖర్చుతోందని అంచనా వేసినట్లు తెలిపారు. ఆడబిడ్డలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తుంటే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు, పేదింటి బిడ్డలు మాత్రమే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని అట్ట పథకాన్ని చూసి ఓర్వలేక పోతున్నారని తెలిపారు. పేదలకు లాభం జరిగే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంటే ఓర్వ లేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసేందుకు ఇందిరమ్మ కమిటీలు వేసి ఇల్లు లేని వారిని నిరుపేదలను గుర్తిస్తున్నామని, మొదటి ప్రాధాన్యతగా వారికి ఇండ్లు ఇస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో నాణ్యమైన విద్యను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత మోడల్ పాఠశాలలు నిర్మించనున్నామని అన్నారు. గత పాలకులు చేసిన అప్పులకు కోట్ల రూపాయలు వడ్డీ కడుతూనే ప్రజలకు ఇచ్చినటువంటి మాటను నిలబెట్టినందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. గుర్రంపేట వెళ్లాలంటే రోడ్డు దాటలేక చాలా ఇబ్బందులు పడేవాళ్ళమని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు కృషితో 15 కోట్ల రూపాయలు మంజూరు చేసామని నేడు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. గణపురం నుండి గుర్రంపేట, చెల్పూర్ వరకు రెండు వరసల రహదారిగా అభివృద్ధి చేస్తామని చర్యలు తెలిపారు. గణపురం మండలంలో మహిళాశక్తి భవన నిర్మాణం చేస్తామని తెలిపారు. సత్యనారాయణరావు తో కలిసి తప్పక ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. భూపాలపల్లి, ములుగు నియోజకవర్గాలను ఒకే నియోజకవర్గంగా భావించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రాంతాన్ని తీసుకొచ్చి అన్ని సమస్యలు సాధనకు కృషి చేస్తామని అన్నారు. అప్పుడు ఇప్పుడు కూడా ప్రజల పక్షానే ఉంటూ ప్రజల కష్టాలను పంచుకుంటామని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో గల్లి గల్లి తిరుగుతూ ప్రజల కష్టాలు, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. సత్యనారాయణరావు నేను ఇద్దరం కలిసి ఈ రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వమని అని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాపాలన విజయోత్సవ సభకు మంత్రి సీతక్క విచ్చేసారని అభినందించారు. మహిళలకు ఉచిత బస్సు, 200 లోపు యూనిట్లు ఉచిత విద్యుత్తు, 500 కే సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకం పెంపు, పేదలందరికీ ఇల్లు కట్టించే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. 4.50. లక్షలు ఇల్లు కట్టించే కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పేదలందరికీ ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో ఇండ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టించి తీరుతామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేసిందని అట్టి అప్పులకు నెలకు 63 వేల కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, ఆర్థికంగా ఎన్ని ఎదురైనప్పటికీ ఇచ్చినటువంటి మాటకు కట్టుబడి మీకు సేవ చేసే కార్యక్రమాలను, అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు సహకారంతో కోటగుళ్లు, పాండవుల గుట్ట, బుగులోని వేంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధితో పాటు గణపురం రిజర్వాయర్ ను టూరిజం హబ్ గా తయారు చేసేందుకు ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. రేణుక ఎల్లమ్మ దేవాలయానికి 50 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో మెడికల్ కాలేజీకి భవనం తప్ప రహదారి సౌకర్యం లేదని గత పాలకుల హడావుడిగా ప్రారంభించి సౌకర్యాలు కల్పన లేకుండా వదిలేసారని విద్యార్థులు కళాశాలకు వెళ్ళడానికి బస్సు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాకు 203 వైద్య సిబ్బంది పోస్టులు అదనంగా మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంత పేదలు వైద్య సేవలకు వరంగల్, హైదరాబాదు వెళ్లకుండా నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. 1.10 కోట్లతో సిటీ స్కానింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంత యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనకు గాంధీనగర్ గుట్ట వద్ద 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత పాలకులు 170 ఎకరాలు తమ స్వార్థం కొరకు ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే తాను తిరిగి భూమిని వెనక్కు తీసుకొని 60 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్క్, 40 ఎకరాల్లో పేదలు చదువుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. 146 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. సంవత్సరంలోపు అట్టి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఘోరి కొత్తపల్లి, టేకుమట్ల మండలాల్లో తహసీల్దార్, ఎంపీడీవో భవన నిర్మాణానికి 6 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గొడవటంచ దేవాలయం అభివృద్ధికి 12.20 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. దేవాలయం వరకు 50 కోట్ల రూపాయలతో రహదారి నిర్మాణానికి నిదులు మంజూరు చేసినట్లు తెలిపారు. బుగులోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి 1.50 కోట్లు రూపాయలతో అటవీశాఖ ద్వారా మెట్లు వెడల్పు చేసేందుకు మంజూరు చేశామని తెలిపారు. గత సంవత్సరం మోరంచపల్లి వద్ద వరదలకు 6 గురు మనుషులు, వేయి విద్యుత్ స్తంభాలు, 11 వందలు మూగజీవులు చనిపోయి 40 ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని అప్పటి. ప్రభుత్వం ఒక్క పైసా కూడా సాయం చేయలేదని, కానీ తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి సీతక్క సహకారంతో 50 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. మరో 46 కోట్లు మంజూరు కావాల్సి ఉందని ఆర్థిక శాఖలో పెండింగు ఉందని మంజూరు చేపించి పనులు చేపిస్తామని తెలిపారు. చనిపోయిన వ్యక్తులకు, అలాగే గేదెలకు ఆర్థిక సహాయం అందించామని పేర్కొన్నారు. 124 చెరువులు తెగిపోతే చెరువులలో నీరు ఆపలేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందని, కానీ తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధర్మారావుపేట తదితర 124 చెరువులను పునరుద్ధరణ పనులు చేపట్టి ఈ కాలంలో పంట సాగుకు అవకాశాలు కల్పించమని తెలిపారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో మీ సేవకుడిగా మిగిలిన పనులన్నీ పూర్తి చేస్తానని తెలిపారు. భూపాలపల్లిలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. గణపురం మండలానికి మండల సమాఖ్య భవనం భేస్మెంట్ స్థాయిలో ఉందని కోటి రూపాయలు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చే నెల 9వ తేదీ వరకు ప్రభుత్వ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజపాలన ప్రజా విజయోత్సవ... కళా యాత్ర కార్యక్రమాలు జరువుతున్నామని తెలిపారు.

> భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మేము ప్రజా సేవకులమని, ప్రజల కష్టాలు, సమస్యలు తీర్చడమే ధ్యేయంగారోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని తెలిపారు. నిరంతరం ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటున్నామని అన్నారు. అభివృద్ధిలో పాటు పేద ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎన్నికల వాగ్దానాలు అమలు చేస్తున్నామని తెలిపారు.
>
> భూపాలపల్లిలో ప్రజలు కల్పించిన అవకాశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతన్నలు నిరుద్యోగ యువత, బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని నిష్పక్షపాతంగా, నిజాయితీగా, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పనిచేస్తూ మీకు సేవకులుగా ఉన్నామని స్పష్టం చేశారు తెలిపారు. తల్లిదండ్రులు తనకు జన్మనిస్తే ... రాజకీయంగా మండల ప్రజలు నాకు జన్మనిచ్చారని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఈ ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు.

ఈ ప్రభుత్వం ప్రజల యొక్క సమస్యలకు జాబుదారితనంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రైవేటు బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరాగాంధీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి పదవి చేపట్టే అవకాశం రెండు ర సార్లు వచ్చినా తృణపాయంగా రాహుల్ గాంధీ వదిలేశారని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే వరకు మనందరం కష్టపడాలని సూచించారు. అబద్దాలు మొట్టమొదటిగా కెసిఆర్ కుటుంబంలోనే పుట్టాయని కేటీఆర్, హరీష్‌రావు ఎం చేశారని ధర్నా చేస్తున్నారని, ధర్నాలు చేసేటువంటి హక్కు వాళ్లకు ఆయన ప్రశ్నించారు. పేదవాళ్ళ కష్టాలు తీర్చడమే తన వృత్తి అని ఈ నియోజకవర్గ సమస్యలు తీర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ ప్రాంత ఇలవేలుపు అయిన కొడవటంచ లక్ష్మి నరసింహ స్వామి మీద ప్రమాణం చేశారు. ప్రజల అభివృద్ధిలో జవాబుదారిగా ఉంటామని... ప్రభుత్వానికి మీ ఆశీర్వాదాలు మీ దీవెనలు ఉండాలని విజ్ఞప్తి చేశారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతజ్ఞ చేపించారు.వెల్తుర్లపల్లి క్రాస్ రోడ్ నుండి గుర్రంపేట వరకు 15 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి పిఏసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో
# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



- **ధర్మసమాజ్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:** ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు విరపాగ రామకృష్ణ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో భారత రాజ్యంగ ఆమోద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు తమ జీవితాంతం పోరాటలు చేసి ఎన్నో ఉద్యమాలు చేసి, ప్రపంచ దేశాలకే ఆదర్శం అయ్యే విధంగా భారతదేశానికి భారత రాజ్యాంగ అందించిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. ఆంగ్లేయులపై పోరాటం చేసి ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడం జరిగింది. ఆ సిద్ధించిన స్వాతంత్ర్య భారతదేశనికి అంబేద్కర్ గారు 2 సంవత్సరాల,11నెలల, 17రోజులు) ఎంతో కష్టపడి తన రక్తాన్ని సిరగా మార్చి భారత రాజ్యాంగం పరిషత్ ద్వారా ఎన్నికై భారతదేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ,సోదర భావం,లౌకిక, ప్రజాస్వామ్య భారత రాజ్యాంగాన్ని రచించిన భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 నాడు భారతదేశ రాజ్యాంగ పరిషత్ కమిటీ భారత రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందని గుర్తు చేశారు. నేటితో భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని తెలియచేస్తూ,75 సంవత్సరాల భారతదేశంలో ప్రజల జీవన మనుగడలో ఎలాంటి మార్పులు లేవని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది దీనికి కారణం భారత దేశ పరిపాలకులు సంపూర్ణంగా భారత రాజ్యాంగాన్ని అమలు పరచకపోవడమే అని మండిపడ్డారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి దేశ రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలుపరిచి అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచిత నాణ్యమైన విద్య,వైద్యం,ఉపాధి, భూమి,ఇల్లు కల్పించాలని హితవుపలికరు.ఈ అగ్రకుల పార్టీలా నాయకుల ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని ఇప్పటికీ కూడా సంపూర్ణంగా అమలు పరచకపోతే భవిష్యత్తులో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ,గ్రామాన భారత రాజ్యాంగాన్ని అవగాహన కల్పిస్తూ వివిధ రూపాల్లో పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని భారత రాజ్యాంగ మయం చేస్తామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్ మహారాజ్,జిల్లా నాయకులు ఆంజనేయులు,అశోక్,కురుమన్న, గంధం నాగరాజ్,కిరణ్,రవి,విజయ్ మధు,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి
# కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- **వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు**

:రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మారుమూల పల్లెలను సైతం అభివృద్ధి పదంలో నడిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని,రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 12250 కోట్లకు సంబంధించిన పనులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని, వనపర్తి నియోజకవర్గంలో సైతం 12 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు మొదలైనట్లు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో మంగళవారం ఆయన నూతన గ్రామపంచాయతీ భవణ నిర్మాణానికి, అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నేడు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించిందని గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలను, నూతన అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణాలను, పొలం బాటలను, రైతులకు వ్యవసాయోగ్యమైన పాంపాండ్స్, వర్మి కంపోస్ట్ ఫిట్ నిర్మాణాలను గ్రామాలలో సిసి రోడ్లు నిర్మాణాలను, నర్సరీ అభివృద్ధిని, చెక్ డ్యామ్ ల నిర్మాణం గల్లి కంట్రోల్ వాల్సు లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టే ఈ అభివృద్ధి పనులు రైతులకు గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగంపల్లి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన చెక్ డ్యామ్ ను వారు పరిశీలించారు.కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ మల్లయ్య, డి ఆర్ డి ఏ పి డి ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ పెద్దమందడి ఎంపీడీవో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలి



- **హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:** సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే )లో పేర్కొన్న అన్ని వివరాలను ఎన్యుమరేటర్ సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు జాగ్రత్తగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల ను ఎన్యుమరేటర్ల సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్ చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. సర్వే వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే వివరాలను నమోదు చేస్తున్నారని, ఇప్పుడు వరకు ఎన్ని పూర్తి చేశారని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్లైన్లో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ సర్వే వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా పకడ్బందీగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేయాలన్నారు. ఇచ్చిన సర్వే వివరాలతో కూడిన పత్రాలు, ఆన్లైన్లో నమోదు చేసిన వాటి సంఖ్యను సరిచూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని
# ప్రారంభించిన మంత్రి సీతక్క

- **సన్న వరి ధాన్యాన్ని 500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది**
- **రైతులకు బోనస్ ఇస్తే ప్రతి పక్షాలకు మింగుడు పడటం లేదు**
- **రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:** మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అని మంత్రి డాక్టర్ సీతక్క రైతులకు సూచించారు.మంగళవారం ములుగు జిల్లా కేంద్రములో సహకార సంఘం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతు బాగుంటేనే ఈ రాష్ట్రం దేశం భాగుంటుంది అని రైతులకు సన్న ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ బోనస్ 500 రూపాయలు చెల్లించడం జరుగుతుందని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను ఒక్కటిగా నెరవేరుస్తున్నం అని ప్రజాపలన అందిస్తున్న మా ప్రభుత్వం పై ప్రతిపక్షాలు విషం కక్కుతూ విమర్శలు చెయ్యడం సబబుకాదని అన్నారు.మిగులు బడ్జెట్ ఉన్న మన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పిన వాళ్ళ బుద్ధి మారటం లేదని మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు రైతులు బిఆర్ఎస్ నాయకుల నమ్మద్దూ అని ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోథ్ రవి చందర్,సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి వైస్ చైర్మన్ మర్రి రాజు తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి నుండి ఖిల్లా ఘణపురం రోడ్డుకు స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలి



- **పెద్దమందడి మండల బిజెపి ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా కేంద్రం నుండి ఖిల్లా ఘణపురం మండల కేంద్రానికి రోజు వందల సంఖ్యలో రహదారి వెంబడి వాహనాలు వెళ్తుంటాయి. వనపర్తి నుండి ఖిల్లా ఘణపురం మండల కేంద్రానికి వెళ్లే దారిలో మధ్య గ్రామాలలో స్పీడ్ బ్రేకర్లు, సింబల్స్, ఆరో మార్కులు, లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పామిరెడ్డి పల్లి, చీకరు చెట్టు తండా, ముందరి తండా, గ్రామాలలో ఎక్కువ ప్రమాదలు జరుగుతున్నందువలన రహదారిపై రాకపోకల వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పెద్దమందడి మండల బిజెపి ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పెద్దమందడి మండల బిజెపి ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్ గత కొంతకాలంగా ఆర్ అండ్ బి అధికారులకు మరియు జిల్లా కలెక్టర్ కు అలాగే అడిషనల్ కలెక్టర్ కు ప్రజావాణిలో దరఖాస్తులు దాదాపు ఐదుసార్లు సమర్పించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బిజెపి మండల ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వనపర్తి నుండి ఖిల గణపురం రోడ్డుకు స్పీదు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు.


## వైద్య విద్యార్థుల కోసం
# పార్థివ దేహం దానం



- **వీరగోని పెంటయ్యకు**
- **పలువురి అభినందన**

**కరీంనగర్,తెలంగాణ ముచ్చట్లు:** దేహదానం పట్ల సమాజంలో అనేక అపోహలు ఉన్నప్పటికీ, వైద్య విద్యార్థుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమాజ హితమే ధ్యేయంగా పనిచేసే వ్యక్తులు కొందరు దేహదానానికి ముందుకు వస్తున్నారు.కరీంనగర్ భగత్ నగర్ కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు వీరగోని పెంటయ్య సతీమణి లక్ష్మి సోమవారం మృతి చెందగా, పార్థీవ దేహాన్ని మంగళవారం చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీకి అందజేశారు.ఉపాధ్యాయుడిగా, మండల విద్యాధికారిగా, ఉపాధ్యాయ సంఘాల నాయకునిగా నిరంతరం ఉపాధ్యాయ సంక్షేమం కోసం, ఆపై సమాజ హితం కోసం పనిచేసిన వీరగోని పెంటయ్య గతంలోనే దేహ దానం కోసం అంగీకార పత్రం అందజేశారు.ఈ క్రమంలో తన సతీమణి అనారోగ్యంతో మృతి చెందడంతో సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో చల్మెడ ఆనందరావు వైద్య కళాశాలకు పార్థివ దేహాన్ని అందజేశారు.సమాజహితం కోరి, వైద్య పరిశోధనకు శరీరదానం చేసిన భర్త పెంటయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఉపాధ్యాయులు, సామాజిక సేవకులు, రాజకీయ నేతలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కవి జూకంటి జగన్నాథం,అన్నవరం దేవేందర్, లచ్చయ్య, ఉపాధ్యాయ సంఘ నేతలు యం.రఘుశంకర్ రెడ్డి,రాజేందర్,కోల రాజమల్లు, జడ్పీటిసి మాజీ సభ్యుడు సారయ్య గౌడ్, బిజెపి నేత నారాయణ రెడ్డి,రవీందర్ రావు, సోమయ్య,శ్రీధర్ లతో పాటు ఉపాధ్యాయ ఉద్యమ,తెలంగాణ రచయితల వేదిక నాయకులు, సింగరేణి నాయకులు పి.చంద్ ,రాజయ్య,ఇంజనీర్ కోల అన్నారెడ్డి మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు తాడూరు కరుణాకర్ ,కనకయ్య, రాంరెడ్డి, శంకర్రావు,వాసు అభినందనలు తెలిపి ,శరీర దాత లక్ష్మి గారికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ యాసిన్, ఎనాటమీ హెడ్ డాక్టర్ అనిత శరీర దాత కుటుంబానికి,సదాశయ ఫౌండేషన్ వారికి అభినందనపత్రం అందజేసి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రవణ్ కుమార్



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వంటేపాక శ్రవణ్ కుమార్ ను నియమించినట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్,తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వంటేపాక శ్రవణ్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ కు,తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి కు శ్రవణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా రజినీ ప్రియ రెడ్డి,శివ,బత్తుల మహేష్ గౌడ్,నరేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రాంగణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఎల్కతుర్తి,తెలంగాణ ముచ్చట్లు:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో చేపడుతున్న జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులకు సంబంధించి జంక్షన్ కూడలితోపాటు ఆర్టీసీ ప్రాంగణ స్థలాన్ని కుడా అధికారులతో కలిసి మంగళవారం కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి తో పాటు సుందరీకరణ కు కుడా ఆధ్వర్యంలో ఇప్పటివరకు చేపట్టిన చర్యలను కుడా అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుడా పీవో అజిత్ రెడ్డి జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులకు సంబంధించన వివరాలను కలెక్టర్కు వివరించారు.ఈ కార్యక్రమం లో రెవెన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్, తహసిల్దార్ జగత్ సింగ్, మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో హైటెన్షన్..
# ఆర్డీవోను 5గంటలు నిర్బంధించిన గ్రామస్థులు..

**తెలంగాణ ముచ్చట్లు , నిర్మల్ జిల్లా**

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో హైటెన్షన్ వాతావరణం చేటుచేసుకుంది. ఆర్డీవో రత్నకల్యాణిని దిలావర్‌పూర్ గ్రామస్తులు కారులోనే దాదాపు 5 గంటలుగా నిర్బంధించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు చేయాలని దిలావర్‌పూర్ గ్రామస్థులు తమ పోరాటం ఉధృతం చేశారు. ఈ మేరకు గ్రామస్తులు హైవేపై మెరుపు దర్నాకు దిగారు. సుమారు 11 గంటలుగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ఇళ్లకి, స్కూళ్లకు తాళాలు వేసి మరీ రాస్తారోకో చేపట్టారు. చిన్నా, పెద్దా అంతా కలిసి ర్యాలీగా రోడ్డెక్కారు. గ్రామస్తుల మెరుపు ధర్నాతో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో దిలావర్పూర్‌లో 500 మంది పోలీసులు భారీగా మోహరించారు.గత కొన్ని రోజులుగా ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా దిలావర్‌పూర్, గుండం పల్లి గ్రామ




ప్రజలు ఆందోళన చేస్తున్నారు. అయితే అధికారులు ఎవ్వరూ పట్టించుకోవడం లేదంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, డీసీపీ అధ్యక్షుడు శ్రీహరిరావులు కనబడటం లేదంటూ రోడ్లపై ప్లకార్డులు ప్రదర్శించారు.గ్రామాల సమీపంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మించొద్దని.. వేరే చోట ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ఇప్పటికే ఇథనాల్ ఫ్యాక్టరీకి పూర్తి స్థాయిలో అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లగచర్ల ఘటన మాదిరిగానేఇదిలా ఉంటే.. ఇటీవల ఇలాంటి ఘటనే సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో జరిగింది. లగచర్ల ఫార్మా పరిశ్రమల ఏర్పాటను వ్యతిరేకిస్తూ స్థానికులు నిరసనలు చేపట్టారు. ఇందులో భాగంగానే ప్రజలు నిరసనలు వ్యక్తం చేశారు.సర్వే కోసం వచ్చిన అధికారులపై కొందరు దాడి చేశారు. ఏకంగా కలెక్టర్ పైనే దాడి చేయడంతో ఈ ఘటన యావత్ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ దాడికి కారకులైన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.



## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:** జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో 'రాజ్యాంగ దినోత్సవాన్ని ' పురస్కరించుకొని పాఠశాల సోషల్ సైన్సెస్ క్లబ్ ఆధ్వర్యంలో ,రామకృష్ణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సమన్వయకర్తగా వివిధ కృత్యాలు విద్యార్థులు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో పాఠశాల ఇన్చార్జి ప్రధోపాధ్యాయులు ,ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ రాజ్యాంగ చారిత్రాత్మక పత్రం మన దేశ పౌరులందరికీ న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ నిర్దేశించే మన ప్రజాస్వామ్య దేశానికి పునాదిగా ఉన్నది రేపటి పౌరులుగా విద్యార్థులు రాజ్యాంగ ప్రాముఖ్యతను జీవితంలో అనుప్రయుక్తం చేసుకునేలా సమాజ స్థాపనలో రాజ్యాంగం మనకు ఇచ్చిన ఫలాలను శక్తివంతంగా అందుకొని మెరుగైన జీవనం కోసం కృషి చేయాలని అన్నారు రాజ్యాంగం ప్రాముఖ్యత, పౌరుల హక్కులు ,బాధ్యతలు , తదితర అంశాలపై వ్యాసరచన, వకృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, సురేష్, పద్మజా కిరణ్, బైప్రసన్న పాల్గొన్నారు.



## భద్రకాళి,కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పరిసరాలను పరిశీలించిన కుడా ఛైర్మన్

- మ్యూజికల్ గార్డెన్‌కు పూర్వ వైభవం తెస్తాం
- కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**వరంగల్ భద్రకాళి చుట్టూ మాడ వీధుల నిర్మాణం కొరకై,కాకతీయ మ్యూసికల్ గార్డెన్ లో చేపట్టనున్న అభివృద్ధి పనులను కుడా వైస్ ఛైర్మన్ అశ్విని తానాజీ వాకడే, కుడా సీపీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, హార్టికల్చర్ అధికార్లతో కలిసి కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారి మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామని, భద్రకాళి జలాశయం ను త్రాగు నీటి జలాశయంగా మారుస్తామని, భద్రకాళి చెరువు ఖబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువుపై సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామని తెలిపారు. అలాగే మ్యూజికల్ గార్డెన్‌కు పూర్వ వైభవం తెస్తామని వరంగల్‌లోని కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనుల్లో వేగం పెంచామని, ఇప్పటికే దాదాపు 90శాతం పూర్తి అయిందని, త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. రూ.కోటీ 60 లక్షల కుడా నిధులతో గార్డెన్ పనులను చేపడుతున్నామని, రెండు మ్యూజికల్ ఫౌంటేన్‌లను ఏర్పాటు, వచ్చే సందర్శకులకు వీనుల విందైన సంగీతానికి అనుగుణంగా నాట్యం చేసే ఫౌంటేన్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గార్డెన్ వెనుకబాగంలో ఒక ఫౌంటేన్, మధ్యలో ఒక ఫౌంటేన్ ఏర్పాటుచేసేలా ప్లాన్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు


**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి, ఖమ్మం క్యాంప్ కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం , పాలేరు నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంధి గురించి మాటలు ఒకవైపు .. భీకర దాడులు మరోవైపు

**తెలంగాణ ముచ్చట్లు:**

ఏదో ఇజ్రాయెల్ పైపై ఒప్పందాలు చేసకుంటోంది తప్పితే నిజంగా కాల్పుల విరమణ చేసుట్టు కనిపించడం లేదు. రెండు రోజుల నుంచి కాల్పుల విరమణ మాకు ఓకే అంటోంది...ఆ ఒప్పందానికి రెడీ కూడా అయింది. కానీ దాడులను మాత్రం ఆపడం లేదు. బీరుట్ మీద విరుచుకుపడుతూనే ఉంది. హెజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులను చేస్తోంది. దీంతోపాటు దాడులు మొదలుకాకముందే ఖాళీ చేసి వెళ్లిపోవాలని అనేక భవనాలకు హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు వైమానిక దాడుల్లో ఎంతమంది మరణించారనే విషయం తెలియడం లేదు. కేబినెట్ సమావేశం.. హెజ్‌బొల్లాతో కాల్పుల విరమణకు ఓకే చెప్పిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు...దీనికి



సంబంధించి భద్రతా కేబినెట్ సమావేశాన్ని ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సమావేశంలోనే సంధికి ఆమోదం చెబుతారని తెలుస్తోంది. ఈ ఒప్పందానికి హెజ్‌బొల్లా కూడా అంగీకరించినట్లు లెబనాన్ అధికారులు తెలిపారు. ఒకవేళ ఇది ఇరువైపులా ఆమోదం పొందితే మాత్రం.. ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా మధ్య కొనసాగుతోన్న యుద్ధం ముగింపునకు కీలక అడుగు పడినట్లే.



## రాపాకపల్లిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ధర్మసాగర్ మండలంలోని రాపాకపల్లి గ్రామంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశ ప్రజలకు పవిత్ర గ్రంథంగా నిలిచిందని అన్నారు. రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం చేస్తూ, మహిళల హక్కులు కల్పించడం వంటి అనేక చారిత్రాత్మక మార్పులకు దారితీసిందని కొనియాడారు. ప్రజలందరూ రాజ్యాంగ దినోత్సవాన్ని గౌరవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.వేడుకలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కందుకూరు ప్రభాకర్, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి కందుకూరి కిషన్, ఇతర నాయకులు కుమారస్వామి, రాజేంద్రప్రసాద్, బాబు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల నాద స్వామి వారి దేవాలయంలో పవిత్రోత్సవాల 2వ రోజు వైభవం

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

ఘనపూర్ మండల కేంద్రంలోని తిరుమల నాద స్వామి వారి దేవాలయంలో పవిత్రోత్సవాల 2వ రోజు కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సేవకాలం, నివేదన హారతి, తీర్థ ప్రసాద గోష్ఠి, ద్వారతోరణ పూజ, అగ్ని ఆరాధన, మూలమంత్ర హవనం, వేద దివ్య ప్రబంధ పారాయణ, నిత్యపూర్ణహుతి వంటి వైదిక కార్యక్రమాలు అర్చకుల ఆధ్వర్యంలో జరిగాయి. పూజా కార్యక్రమాలకు ఆలయ ప్రధాన అర్చకులు కలకోట రామనుజాచార్యులు నేతృత్వం వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ సునీత దంపతులు, వర్షిణి, కుంభం నరేందర్ హేమలత, దేవకి, నిర్మల, సౌమ్య, విమల, యాదమ్మ, రాజు, గోపి తదితరులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కలిసిన ఎంపి కావ్య

**న్యూ ఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణలో నాలుగు కొత్త విమానాశ్రయాల ఏర్పాటుపై చర్చించారు. ముఖ్యంగా, వరంగల్ మామూనూరు విమానాశ్రయాన్ని త్వరగా పూర్తిచేయడంపై ఎంపీ కడియం కావ్య కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా, రామ్మోహన్ నాయుడు వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నట్లు, రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతుల కల్పన, భూ సేకరణ పూర్తి అయిన తరువాత రెండు సంవత్సరాల్లో విమాన రాకపోకలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వరంగల్ పట్టణ అభివృద్ధికి 4,000 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు, నగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి



చేసేందుకు తీసుకున్న చర్యలను వివరించారు.

ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎయిర్ పోర్ట్ అథారిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## వర్ధన్నపేటలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట,తెలంగాణ ముచ్చట్లు:**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట టౌన్‌లోని అంబేద్కర్ సెంటర్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక వేడుకలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిన రోజు సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువలు ప్రజలకు అందించే ప్రతిష్ఠాత్మక ఘట్టంగా అభివర్ణించారు. “మన దేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దదని, అది సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రతిపాదించే గొప్ప దస్తావేజుగా నిలుస్తుందని” అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యెద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబిడ్ రాజ్ రెడ్డి, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, పర్వతగిరి మాజీ జెడ్పీటీసీ సంగులాల్, మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## భవిష్యత్తులో యుద్ధాలన్ని డ్రోన్లతోనే అంటున్న మస్క్!

**:తెలంగాణ ముచ్చట్లు:**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్ డోజ్ సంయుక్త సారథులుగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామి లను నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించేందుకు మస్క్ పలు సూచనలు ఇచ్చారు.

ఆధునిక ఫైటర్ జెట్ ల కంటే డ్రోన్ ల వల్లే ఎక్కువ మేలు జరుగుతుందని పేర్కొన్నారు.భవిష్యత్తు యుద్ధాలు డ్రోన్‌లతోనే జరుగుతాయన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.డ్రోన్ ల వినియోగ కాలంలో మానవ సహిత ఫైటర్ జెట్ లను వాడటం లేదు.ఎందుకంటే అవి ఫైలట్ లను చంపేస్తున్నాయి. అయినా ఇంకా కొంతమంది ఎఫ్ 35వంటిమనుషులు నడిపే యుద్ధ విమానాలను తయారు చేస్తున్నారు. అయితే ఆ డిజైన్ లు నేటి అవసరాలకు అనుగుణంగా లేవు అని మస్క్ రాసుకొచ్చారు.

ఎఫ్ 35 ఫైటర్ జెట్ లు ప్రపంచంలోనే అత్యంత అధునాతన యుద్ధ విమానాలు. దీనిలో అధునాతన ఫీచర్లు, రాడార్ గుర్తించకుండా ఉండే వ్యవస్థలు కూడా ఉన్నాయి. అయితే ఈ ఫైటర్ జెట్ పలు సాంకేతిక సమస్యలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా కంప్యూటర్ ప్రోగ్రామ్ ల రూపకల్పనలో దాని నిర్వహణ ఖర్చులు వంటి విషయాల్లో విమర్శలు ఎదుర్కొంటుంది.

ట్రంప్ సంచలన నిర్ణయం.. ఆ దేశాలకు బిగ్ షాక్

ట్రంప్ వివిధ దేశాల నుంచి దిగుపతి అయ్యే వస్తుల సుంకాలపై కీలక నిర్ణయం తీసుకోనున్నారు. మెక్సికో, కెనడా దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకం విధించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్ మీడియా వేదిక ద్వారా ఓ పోస్ట్ చేశారు. చట్టవిరుద్ధమైన మాదక ద్రవ్యాల సరఫరా, వలసలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. '' జనవరి 20నా మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో ఒకటిగా మెక్సికో, కెనడా నుంచి అమెరికాకు వచ్చేటటువంటి అన్ని ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధించేందుకు అవసరమైన డాక్యుమెంట్స్‌పై సంతకం చేస్తానని'' చెప్పారు. దీంతోపాటు చైనా వస్తువులపై కూడా 10 శాతం సుంకం విధించాలని నిర్ణయం తీసుకున్నట్లు మరో పోస్ట్‌లో రాసుకొచ్చారు.

ట్రంప్ ఆర్థిక అజెండాలో సుంకాలు కీలకంగా ఉన్నాయి. తాను అధ్యక్షుడిగా అయ్యాక వివిధ దేశాల నుంచి వచ్చే వస్తువులపై దిగుమతి సుంకాలు విధిస్తానని చాలాసార్లు చెప్పిన సందర్భాలు ఉన్నాయి. ఇందులో భాగంగానే తాజాగా ఆయన నిర్ణయం తీసుకోవడం గమనార్హం. మరోవైపు ఈ సుంకాలు దేశ వృద్ధిని దెబ్బతీస్తాయని, అలాగే ద్రవ్యోల్బణాన్ని కూడా పెంచుతాయని పలువురు ఆర్థకవేత్తలు హెచ్చరికలు చేస్తున్నారు. అయితే కెనడా నుంచి అమెరికాకు వెళ్లే వస్తువులపై 25 శాతం సుంకాలు విధించడాన్ని కెనడా నేత జిగ్మీత్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని ఆయన వ్యతిరేకించారు. సుంకాలు పెంచినట్లు ఉన్న వార్తను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో నేతృత్వంలోని లిబరల్ ప్రభుత్వం దేశం కోసం నిలబడాలని, సుంకాల పెంపునకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

బుధవారం 27 –11–2024

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

# ఓటర్ల జాబితా తారుమారుకు బీజేపీ కుట్ర

○ సీఎం సంచలన ఆరోపణ

**తెలంగాణ ముచ్చట్లు, న్యూఢిల్లీ:**

దేశ రాజధాని ఢిల్లీలో ఓటర్ల జాబితాను తారుమారు చేసేందుకు బీజేపీ సారథ్యంలోని కేంద్రం భారీ కుట్రకు తెరలేపిందని ముఖ్యమంత్రి అతిషి ) సంచలన ఆరోపణలు చేసారు. ముఖ్యంగా ఆప్‌ను అనూకూల ఓటర్లను జాబితా నుxచి పెద్దఎత్తున తొలగించేందుకు ప్రభుత్వ యంత్రాగాన్ని బీజేపీ దుర్వినియోగం చేస్తోందని సోషల్ మీడియా 'ఎక్స్'లో ఆమె పేర్కొన్నారు. అక్టోబర్ 28న 29 మంది సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్లు, అదనపు జిల్లా మెజిస్ట్రేట్లను బదిలీ చేయడం ద్వారా కుట్రకు బీజేపీ తెరతీసిందని అతిషి ఆరోపించారు. ఆ తర్వాత స్వల్ప వ్యవధిలోనే ఓటర్ల జాబితా నుంచి ఆప్ ఓటర్లను తొలగించాలని అధికారులకు ఆదేశాలిచ్చిందని, ఈ ఉత్తర్వులు నేరుగా ఎస్‌డీఎం కార్యాలయాల నుంచి వచ్చాయని చెప్పారు. ఆప్ ఓటర్లను జాబితా నుంచి తొలగించాలని అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజస్ట్రేషన్ ఆఫీసర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లకు (ఏఈఆరోవోబీఎల్ఓ) ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. 29 మంది ఎస్‌డీఎంలుఏడీఎంలను బదిలీ చేసిన తర్వాత ఆప్ సపోర్టర్లు, ఓటర్ల జాబితాను అధికారులకు హ్యాండోవర్ చేసినట్టు అతిషి పేర్కొన్నారు ఏఈఆర్‌వోబీఎల్ఓ అధికారులు ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా బీజేపీ కుట్రను బహిర్గతం చేయాలని ఏఈఆర్ఓబీఎల్ఓ అధికారులను ఆమె కోరారు. అధికారులపై ఒత్తిడిలు వస్తే దానిని వెంటనే రికార్డు చేసి తనకు పంపాలని, వెంటనే తాము తక్షణ చర్యలు తీసుకుంటామని ఏఈఆర్ఓబీఎల్ఓ అధికారులకు సీఎం విజ్ఞప్తి చేశారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు 2025 ఫిబ్రవరిలో జరగాల్సి ఉండగా, వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఆప్ ఉంది. చివరిసారిగా 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాలకు ఆప్ 62 స్థానాలను గెలుచుకుని తిరుగులోని ఆధిక్యత చాటుకుంది.





## ఏపీలో నూతన టెక్స్ టైల్ పాలసీ.. మహిళలకూ చంద్రబాబు శుభవార్త

**తెలంగాణ ముచ్చట్లు ,ఆంధ్రప్రదేశ్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాటి నుండి పారిశ్రామిక ప్రగతికి, పెట్టుబడుల సాధనకు, ఇదే సమయంలో ఉద్యోగ , ఉపాధి అవకాశాల కల్పనకు శ్రీకారం చుట్టిన ఏపీ ప్రభుత్వం వరుసగా పారిశ్రామిక ప్రగతికి నూతన పాలసీలను తీసుకు వస్తుంది. రాష్ట్రంలో సమృద్ధిగా పెట్టుబడులు సాధించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధిని సాధించేందుకు ప్రయత్నం చేస్తున్న ఏపీ ప్రభుత్వం ఆ దిశగా కీలక అడుగులు వేస్తుంది.పారిశ్రామిక ప్రగతి ద్వారా సంపద సృష్టించటం పైన దృష్టి పెట్టిన చంద్రబాబు ప్రభుత్వం నూతన పాలసీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే 10కి పైగా పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో కొత్తగా టెక్స్ టైల్ పాలసీని తీసుకువచ్చేందుకు కీలక నిర్ణయం తీసుకుంది . దీనిలో భాగంగా నూతన టెక్స్ టైల్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో నేడు సమీక్ష నిర్వహించారు. రూ.10 వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ఏపీ సర్కార్ ప్లాన్ రూ.10 వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా నూతన టెక్స్ టైల్ పాలసీ రూపకల్పన చేశారు. దీని ద్వారా 2 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని, దీని ద్వారా మహిళలకు కూడా ఉపాధి కల్పించవచ్చని భావిస్తున్నారు. కొత్త పాలసీలో ప్రోత్సాహకాలు ఇచ్చి వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంట్స్ అండ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్స్ కు ప్రోత్సాహం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. మహిళలకు ఉపాధి ఇచ్చే యోచనలో చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు మహిళలకు అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై కూడా ప్రతిపాదించారు. కొత్త పాలసీలో భాగంగా కేపిటల్ సబ్సిడీ పెంచనున్నారు. 201823 పాలసీ కంటే మరింత మెరుగ్గా ఈ పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ రంగంలో వచ్చే పెట్టుబడుల ద్వారా గ్రామ స్థాయిలో పెద్ద ఎత్తున మహిళలకు ఉపాధి కల్పించవచ్చని సిఎం అన్నారు.వస్త్ర తయారీలో పెట్టుబడులకు ఉత్తమమైన వేదిక వస్త్ర తయారీలో పెట్టుబడులకు కొత్త పాలసీ ద్వారా రాష్ట్రం ఉత్తమమైన వేదిక అవుతుందని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పాలసీ డ్రాఫ్ట్ పై సంతృప్తి వ్యక్తం చేసిన సిఎం దీనికి ఆమోదం తెలిపారు. రానున్న రోజుల్లో దీన్ని క్యాబినెట్ ముందుకు తీసుకువచ్చి ఏపీలో అమలు దిశగా అడుగులు వెయ్యాలని భావిస్తున్నారు. టెక్స్ టైల్ పాలసీతో పాటు లెదర్ పాలసీపైనా సమీక్ష చేసిన సీఎం చంద్రబాబు మరింత కసరత్తు తరువాత లెదర్ పాలసీపై ముందుకు వెళ్లాలని సూచించారు.



## ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

**తెలంగాణ ముచ్చట్లు ,గద్వాల టౌన్:**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రై తు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాలతో తిప్పికొడదామని ఏఐటీయూసీ జి ల్లా అధ్యక్షుడు ఆంజనేయులు పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చ, జాయింట్ ప్లాట్‌ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్‌లో రైతు, కార్మిక సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మల్టీనేషనల్ కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం బడ్జె ట్‌లో డిజిటల్ వ్యవసాయ మిషన్‌ను కేంద్రం ప్రకటించిందని, దీని ద్వారా పాలకులు కాంట్రాక్ట్ వ్యవసాయాన్ని ప్రోత్సహి ంచడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం అ మలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్స్ వల్ల కనీస వేతనం, ఉద్యోగ, సామాజిక భద్రత కొరవడిందన్నారు. కార్పొరేట్ సంస్థలకు రూ.16.6లక్షల కోట్ల అప్పులను మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం.. రైతుల అప్పులను మాఫీ చేయడంలో కాలయాపన చేస్తోందన్నారు. కార్యక్రమంలో గోపాల్, వీవీ నరసింహ, కృష్ణ, ఆశన్న, కాశీం, ప్రవీణ్, రాజు, నాగరాజు, వినోద్, రేవతి, కిష్టన్న, మార్క్ రాజన్న, దాసు, మస్తాన్, మహేష్ ఉన్నారు.అలంపూరు: పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రం కాలరాస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి రాజు అన్నారు. పట్టణంలోని ఎంపీ డీవో కార్యాలయం ఎదుట అంబేద్కర్ విగ్రహం ఎదు ట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేలమ్మ, వెంకటస్వామి, నాగరాజు, అయ్యప్ప, మౌలాలి పాల్గొన్నారు.



## మెగా ఫ్యామిలీకి బంపర్ ఇచ్చిన చంద్రబాబు..!

**తెలంగాణ ముచ్చట్లు ,ఆంధ్రప్రదేశ్:**

ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబర్ 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ. 13న నామినేషన్ల ఉపసంహరణకు గడువు. డిసెంబర్ 20వ తేదీన పోలింగ్.. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ జరుగనుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో ముగ్గురు ఎంపీలు ఆ పార్టీతో పాటు, తమ పదవులకు రాజీనామా చేశారు. మోపిదేవి వెంకటరమణారావు, బీదమస్తాన్, ఆర్.కృష్ణయ్య రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలు అయిన విషయం తెలిసిందే. ఖాళీ అయిన మూడు స్థానాలకు ఇప్పుడు ఎన్నికలు జరగనున్నాయి.తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ మూడు పార్లమెంట్ స్థానాల్లో ఒకటి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. నాగబాబుని ఢిల్లీ రాజకీయాల్లోకి పంపించాలని పవన్ కళ్యాణ్ ఆలోచిస్తున్నారు. ఈసారి కూటమి తరఫున పోటీ చేసి ఉంటే ఆయన అనకాపల్లి నుంచి ఎంపీ అయ్యేవారు. కానీ మూడు పార్టీల సీట్ల సర్దుబాటు విషయంలో నాగబాబు సీటు వదులుకోవాల్సి వచ్చింది. దీంతో ఇప్పుడు ఆయన్ను రాజ్యసభకు పంపించాలని పవన్ కల్యాణ్‌తో పాటు, చంద్రబాబు సైతం భావిస్తున్నారు. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం కనిపిస్తోంది.టీడీపీ నుంచి దివంగత నేత నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసిని పేరు వినిపిస్తోంది. బీజేపీ నుంచి మరో ఎంపీని ఎంపిక చేస్తారని తెలుస్తోంది.

## త్వరలోనే వారి ఖాతాల్లో రూ.5 లక్షలు!

**తెలంగాణ ముచ్చట్లు,**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో దృష్టి సారించింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేస్తామని మాటిచ్చింది.ఇందిరమ్మ ఇళ్ళ పథకంపై ప్రభుత్వం కసరత్తు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి ఉచితబస్సు ప్రయాణాన్ని, 200యూనిట్ల లోపు ఉచిత కరెంటు సదుపాయాన్ని, ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్‌ను, రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీని అమలు చేస్తోంది. ఇక ఇదే సమయంలో తాజాగా మరొక హామీని నిలబెట్టుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కాంగ్రెస్ పార్టీ తమ ఇచ్చిన ప్రధాన హామీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి పెద్ద కొంతకాలంగా కసరత్తు చేస్తుంది.

ఇందిరమ్మ ఇళ్ళ పథకం కోసం నిరీక్షణ ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ సొంత స్థలం ఉన్న పేదవారికి ఇల్లు నిర్మాణం చేయడం కోసం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని పేర్కొంది. అయితే ఈ పథకం అమలు కోసం ఇల్లు లేని నిరుపేదలు చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. నవంబర్ తొలి వారంలో ఈ పథకాన్ని అమలు చేస్తారని భావించినప్పటికీ అది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు. కీలక విషయం చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకం పైన మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక విషయాన్ని వెల్లడించారు ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇళ్లు మంజూరు చేసిందని త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు పూర్తి పారదర్శకంగా గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులు ఎంపిక చేస్తామని ఇందులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండబోదని ఆయన తెలిపారు.5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం త్వరలోనే మొదటి విడతలో ఖాళీ స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులు 400 చదరపు అడుగుల కొత్త ఇల్లు నిర్మించుకోవాలని, లబ్ధిదారునికి ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తుందని పేర్కొన్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు, నాలుగు విడతల్లో లబ్ధిదారుల ఖాతాలలో జమ చేస్తామని తెలిపారు.

మంత్రుల ప్రకటనలతో నిరుపేదల ఆశలు మొత్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తామని మంత్రులు వరుస ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఖచ్చితమైన తేదీ ఇప్పటివరకు వెల్లడించలేదు. దీంతో నేడు రేపు అంటూ ఇల్లు కట్టుకోవాలి అనుకునే నిరుపేద లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.



## కొత్త విమానాశ్రయాలకు అనుమతులివ్వండి

○ కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రికి సిఎం రేవంత్ విజ్ఞప్తి

**న్యూ ఢిల్లీ ప్రతినిధి,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణలో రెండో రాజధాని నగరంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్‌లో విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన అనుమతులను మంజూరు చేయడంతో పాటు తక్షణం పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఆ విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన 253 ఎకరాల భూ సేకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రూ.205 కోట్లను భారత విమానయాన సంస్థకి అందజేసినట్టు తెలిపారు.

తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్రానికి చెందిన అందుబాటులో ఉన్న ఎంపీలతో కలిసి ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసి చర్చించారు.

తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించిందని ముఖ్యమంత్రి వివరిస్తూ, వరంగల్‌తో పాటు పాల్వంచ, అంతర్గాం, ఆదిలాబాద్‌లలో ప్రతిపాదిత విమానాశ్రయాల గురించి కేంద్ర మంత్రికి నివేదించారు.వరంగల్ తో పాటు మిగతా ప్రాంతాల్లో విమానాశ్రయాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై వారితో చర్చించారు. ఒక విమానాశ్రయం నుంచి మరో విమానాశ్రయానికి 150 కి.మీ దూరం ఉండాలన్న నిబంధన అడ్డురాదని, ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ సంస్థ నుంచి నిరభ్యంతర పత్రం పొందిన అంశాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిపాదిత విమానాశ్రయ ఏర్పాటుకు గతంలో గుర్తించిన స్థలం అనువుగా లేనందున ప్రత్యామ్నాయంగా పాల్వంచలో 950 ఎకరాలు గుర్తించినట్టు సీఎం గారు వివరించారు. ఆ భూమి వివరాలు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అందజేశామని, వెంటనే విమానాశ్రయ ఏర్పాటుకు తదుపరి చర్యలు తీసుకోవాలని కోరారు.పెద్దపల్లి జిల్లాలో గతంలో గుర్తించిన భూమి విమానాశ్రయ నిర్మాణానికి అనువుగా లేదని ఏఏఐ ప్రీఫీజుబిలిటీ సర్వేలో తేలిన విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, అందుకు ప్రత్యామ్నాయంగా అంతర్గాంలో 591.24 ఎకరాలు గుర్తించామని, దానిపై తదుపరి చర్యలు చేపట్టాలని కోరారు.ఆదిలాబాద్‌లో భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఆధ్వర్యంలో ఇప్పటికే 369.50 ఎకరాల భూమి ఉందని, పూర్తి స్థాయి కార్యకలాపాల విస్తరణకు అదనంగా 249.82 ఎకరాలు అవసరమని, అదనంగా అవసరమైన భూమిని సేకరించి అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని కలిసిన సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , రామసహాయం రఘురాం రెడ్డి , చామల కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య , కుందూరు రఘువీర్ ఉన్నారు.

## ఈవీఎం ట్యాంపరింగ్ అని అప్పుడే తెలిసింది

**తెలంగాణ ముచ్చట్లు ,ఆంధ్రప్రదేశ్:**



ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఘోర ఓటమిని మూటగట్టుకుంది. ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ ఏకంగా 164 ఎమ్మెల్యే సీట్లును కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. అయితే కూటమి గెలుపు వెనుక ఈవీఎం కుట్ర దాగి ఉందని వైసీపీ నేతలు బలంగా నమ్ముతున్నారు. పక్కా వైసీపీ పోలింగ్ బూత్‌ల్లో కూడా కూటమికి మెజార్టీ సాధించడం పలు అనుమానాలకు దారి తీసింది. పోలైన ఓట్ల కన్నా, లెక్కించిన ఓట్లే అధికంగా ఉండటంతో ఈవీఎంలపై పలు అనుమానాలు తలెత్తాయి. తాజాగా మాజీ మంత్రి రోజా సైతం దీనిపై రియాక్ట్ అయ్యారు.ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోరోజా మాట్లాడుతూ..తొలి రౌండ్లో తనకు బాగా కలిసివచ్చే వడమాలపేట ఓట్లు లెక్కిస్తారని.. అది వైసీపీకి కంచుకోట లాంటి ప్రాంతం అని.. అయితే అక్కడే ప్రత్యర్థికి 3వేల మెజారిటీ రావడం చూసి తాను షాక్ తిన్నానని.. దీంతో ఎన్నికలు సక్రమంగా జరగలేదని, ఈవీఎంలలో ఏదో చేశారని అర్థమై.. తాను కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు.తాను నగరి నియోజకవర్గంలో ఎంతో చేశానని.. తమ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అద్భుతంగా అమలు చేశామని.. అలాంటిది దివంగత టీడీపీ నేత గాలి ముద్దుకృష్ణమనాయుడు కూడా రెండు, మూడు వేల ఓట్లతోనె గెలిచిన చోట ఆయన కుమారుడు మాత్రం 40 వేల మెజారిటీతో ఎలా గెలుస్తాడు అంటూ రోజా ప్రశ్నించారు. ఇదే సమయంలో... ఎన్నికలకు సుమారు రెండు నెలల ముందు జిల్లాలోని పోలీసు ఉన్నతాధికారులందరినీ మార్చేశారని.. ప్రభుత్వ వ్యవస్థే కూటమి చేతుల్లోకి వెళ్లిపోయినట్లు అనిపించిందని రోజా తెలిపారు. అందుకే ఈ ఎన్నికలను తాను నమ్మడం లేదని.. ప్రతీ ఇంటికీ ఎంతో మంచి చేసిన జగన్ లాంటి వ్యక్తిని కాదని వేరే వాళ్లకు జనం ఓటేసె పరిస్థితి లేదని ఆమె తెలిపారు. ఇక ఈవీఎంల గురించి వైసీపీ అధినేత జగన్ సైతం స్పందించారు

ఈవీఎల పనితీరును జగన్ ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ఈవీఎంల పనితీరు గురించి దేశవ్యాప్తంగా విస్తృతంగా ఉన్న ఆందోళన ఈవీఎంల యొక్క వాస్తవికతను ప్రశ్నించడానికి,, ప్రపంచవ్యాప్తంగా మెజారిటీ దేశాలలో ఉన్న పద్ధతిలో బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలకు ఎందుకు వెళ్ల కూడదని మనల్ని మనం ప్రశ్నించుకునేలా చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యం ప్రబలంగా ఉండటమే కాకుండా అభివృద్ధి చెందేలా చూడాలని జగన్ కోరారు.

## కన్నీళ్లు పెట్టిస్తున్న దృశ్యాలు.. వారంలో మూడోసారి ఫుడ్

**తెలంగాణ ముచ్చట్లు ,స్టేట్ బ్యూరో**

పాయిజన్నారాయణ పేట జిల్లా మాగనూరు జడ్పీ స్కూల్‌లో మళ్లీ ఫుడ్ పాయిజన్ జరిగింది. మధ్యాహ్నా భోజనం వికటించి 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆ 15 మంది విద్యార్థులను మక్తల్ హాస్పిటల్‌కు స్కూల్ సిబ్బంది తరలించింది. ఇది వరకు ఇదే స్కూల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగింది.మళ్లీ ఐదు రోజుల వ్యవధిలోనే ఇలా మూడో సారి జరగడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజుల క్రితమే కలెక్టర్ ఆ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ చేశారు. వంట గది, స్కూల్ పరిసరాలు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు.వెంటనే అన్ని రూమ్‌లు క్లీన్‌గా ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా వంటగది క్లీన్‌గా ఉండేటట్లు చూడమని.. విద్యార్థులకు మంచి ఆహారం అందిమని చెప్పారు. అలా చేయని యెడలా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అయినా వారి తీరు మారలేదు. మళ్లీ అదే స్కూల్‌లో ఫుడ్‌పాయిజన్ అయింది. ఇటీవల ఫుడ్ పాయిజన్ఇటీవల బుధవారం మధ్యాహ్నం స్కూల్‌లో భోజనం చేసిన విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. భోజనం తిన్న తర్వాత దాదాపు 110 మంది తీవ్ర ఇబ్బందిపడటంతో స్కూల్ సిబ్బంది వెంటనే స్పందించింది. ఓ ప్రభుత్వ డాక్టర్‌ను స్కూల్‌కు పిలిపించింది. అందులో 15 మంది విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండటంతో ఫస్ట్ ఎయిడ్ చేశారు. అందులో తొమ్మిది మందిని మెరుగైన చికిత్స కోసం మక్తల్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. అందులో ముగ్గురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మహబూబ్‌నగర్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.



# మార్వెల్ క్వీన్‌లా రాశీ ఖన్నా స్టైల్!

ఈ బ్యూటీ డిజైనర్ దుస్తుల ఎంపిక రియల్లీ ఇంప్రెస్సివ్! అంటూ పొగిడేస్తోంది యూత్. ఇంతకుముందు వంగపువ్వు రంగు ఫ్రాకులో గుబులు రేపిన రాశీ ఇటీవల ఫోటోషూట్ల పరంగా అంతకంతకు వేడి పెంచేస్తోంది.

అవును.. చూస్తుండగానే ఎంత మార్పు? తెలుగు సినీపరిశ్రమలో దశాబ్దం కెరీర్ ని విజయవంతంగా రన్ చేసిన రాశీ ఖన్నా తమిళం, హిందీలోను నటిస్తోంది. ఇటీవల రాజ్ అండ్ డీకే వెబ్ సిరీస్ 'ఫర్జీ'లో నటించాక ఇమేజ్ మరింత పెరిగింది. చూస్తుండగానే రాశీ హాలీవుడ్‌కి జంప్ అయ్యేట్టే ఉంది.రోమ్ వెళితే రోమన్ లా ఉండాలని భావించిందో ఏమో కానీ, ఇప్పుడు గెటప్ మొత్తం మార్చేసింది ఈ దిల్లీ బ్యూటీ. చూస్తుండగానే సూపర్ ఉమెన్ గా మారింది. ఈ లుక్కు చూడగానే యాక్షన్ క్వీన్ ని తలపిస్తోంది. రాశీ స్టన్నర్ లుక్ ప్రస్తుతం ఇంటర్నెట్ లో డిబేటబుల్ గా మారింది. ప్రొఫెషనల్ ఫోజ్ ఎరా.. ఆల్వేస్ ఆన్ డ్యూటీ! అంటూ ఈ ఫోటోషూట్ ని షేర్ చేసింది రాశీ.ఈ బ్యూటీ డిజైనర్ దుస్తుల ఎంపిక రియల్లీ ఇంప్రెస్సివ్! అంటూ పొగిడేస్తోంది యూత్. ఇంతకుముందు వంగపువ్వు రంగు ఫ్రాకులో గుబులు రేపిన రాశీ ఇటీవల ఫోటోషూట్ల పరంగా అంతకంతకు వేడి పెంచేస్తోంది. ప్రియాంక చోప్రా, సమంత బాటలోనే ఈ అమ్మడు కూడా కొత్తగా ప్లాన్ చేస్తోందని అర్థమవుతోంది. మార్వెల్ క్వీన్ లా ఉంది.. రాశీ ఒకవేళ హాలీవుడ్ కి జంప్ అవుతుందేమో! అంటూ అభిమానులు జోష్ ఫుల్ గా కామెంట్ చేస్తున్నారు. ఇటీవలే విడుదలైన ది సబర్మతి రిపోర్ట్ వెబ్ సిరీస్ కి విమర్శల ప్రశంసలు దక్కాయి. ఇందులో రాశీఖన్నా నటనకు మంచి పేరొచ్చింది. తదుపరి సినిమాల గురించి ప్రకటిస్తుందేమో వేచి చూడాలి.



# పుష్ప 2 రన్‌టైమ్?

డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న పుష్ప 2 ది రూల్ గురించి ప్రతి చిన్న విషయం సినీప్రేమికుల మధ్య చర్చనీయాంశంగా మారుతోంది. తాజాగా రన్‌టైమ్‌కి సంబంధించిన ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పుష్ప 2 ఫైనల్ కట్ 3 గంటల 21 నిమిషాల నిడివితో సిద్ధంగా ఉందని సమాచారం. టాలీవుడ్‌లో ఇంత నిడివితో సినిమా రావడం చాలా సంవత్సరాల తరువాత జరుగుతోంది.ఇదే నిడివి బాలీవుడ్ మూవీ యానిమల్‌కు ఉన్నప్పటికీ, ఆ సినిమా ప్రేక్షకులను విసుగురాకుండా థియేటర్లో కట్టిపడేసింది. పుష్ప 2 కూడా ఇంతే నిడివితో వస్తే, అల్లు అర్జున్ అభిమానులకు నిజంగా పండుగే. అయితే, ఇంత పొడవైన రన్‌టైమ్‌తో మల్టీప్లెక్స్ షోలను షెడ్యూల్ చేయడం సవాలుగా మారవచ్చు. అయినప్పటికీ, యానిమల్ మాదిరిగా ప్రేక్షకులు దీన్ని కూడా ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నారు. ప్రేక్షకులు మూడున్నర గంటల పాటు కథలో మునిగిపోవాల్సి వస్తుంది. అందుకు అనుగుణంగా కంటెంట్ పక్కాగా ఉండాలని భావిస్తున్నారు. ఏమాత్రం బోర్ కొట్టించినా కూడా మొదటికే మోసం వస్తుంది. టాక్ తేడాగా ఉంటే మాత్రం ఆ ప్రభావం పడుతుంది. కాబట్టి రన్ టైమ్ అధికంగా ఉంటే ఎప్పటికైనా రిస్కే. రాజమౌళి కూడా బాహుబలి విషయంలో అలాంటి రిస్క్ చేయలేదు. RRR కు మాత్రం మల్టీస్టారర్ కాబట్టి 3 గంటల నిడివి తీసుకోక తప్పలేదు. అయితే పుష్ప 2 స్థాయిలో బలమైన కథ, ఇంటర్వెల్ హైప్తో అయితే ఇదేమీ పెద్ద సమస్య కాదని విశ్లేషకులు అంటున్నారు. ఇంతకముందు ఇలాంటి రన్‌టైమ్ తో వచ్చిన సినిమాలకు ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ లభించిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, డిస్ట్రిబ్యూటర్లు పుష్ప 2కి సానుకూలంగా సిద్ధమవుతున్నారు.

## sports స్పోర్ట్స్ sports స్పోర్ట్స్



# వైభవ్ వయసు 13 కాదా?

ఐపీఎల్ వేలంలో 13 ఏళ్లకే కాంట్రాక్ట్ దక్కించుకున్న ఆటగాడిగా బిహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ రికార్డులకెక్కాడు. కానీ అది అసలు వయస్సు కాదని, అతడికి 15 ఏళ్లు ఉంటాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిని అతడి తండ్రి సంజీవ్ తోసిపుచ్చాడు. ఈ విషయంలో తమకెలాంటి భయం లేదని, కావాలంటే పరీక్ష చేయించుకోవచ్చని సవాల్ విసిరాడు. వైభవ్ ఎనిమిదిన్నర ఏళ్ల వయస్సులోనే బీసీసీఐ బోన్ టెస్టుకు హాజరయ్యాడని గుర్తుచేశాడు. అవసరమైతే మరోసారి ఇదే తరహా పరీక్ష చేసుకోవచ్చన్నాడు. మరోవైపు వేలానికి ముందే నాగ్‌పూర్‌లో రాజస్థాన్ జట్టు ట్రయల్‌స్‌కు వైభవ్ హాజరయ్యాడని చెప్పాడు.




# హైదరాబాద్ బుడతడు.. ప్రపంచాన్ని జయించాడు

అండర్-8 ప్రపంచ క్యాడెట్స్ చెస్ చాంపియన్‌షిప్‌ను హైదరాబాద్ బుడతడు ఎ. దివిత్ రెడ్డి సొంతం చేసుకొన్నాడు. ఆడిన 11 రౌండ్లలో తొమ్మిది గెలిచి.. రెండు గేమ్‌లు ఓడిన దివిత్ మొత్తం 9 పాయింట్లు సాధించాడు. మరో భారత ఆటగాడు సాత్విక్ స్వైన్, చైనా క్రీడాకారుడు జిమింగో గు కూడా దివిత్‌తో సమానంగా టాప్‌లో నిలిచారు. కానీ, టైబ్రేకర్‌లో మెరుగైన ప్రదర్శన కనబరచిన దివిత్ స్వర్ణం సాధించగా.. సాత్విక్ రజతం, జిమింగో కాంస్యం దక్కించుకొన్నారు. కాగా దివిత్ ఖాతాలో 1784 ఫిడే రేటింగ్ పాయింట్లున్నాయి.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151.
Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in